


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in








EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:93 SATURDAY ,SEPTEMBER 12,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :93 శనివారం, సెప్టెంబర్ 12, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో విద్యార్థులకు చదువుకు కొండంత అండ

**ఉచిత బస్సు ప్రయాణంతో నెలకు రూ.2,500 వరకు..**

**ఏటా రూ.10,000 నుండి రూ.25,000 వరకు ఆదా.!**




**తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే వేలాది మంది ఆడపిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. పల్లెల నుండి గ్రామీణ ప్రాంతాల దాకా, పట్టణాల నుండి నగరాల వరకు ఉదయాన్నే పుస్తకాల బ్యాగులతో బస్సు ఎక్కే ప్రతీ విద్యార్థిని మొహంలో ఇప్పుడు ఒక కొత్త ధైర్యం, ఆనందం కనిపిస్తోంది. ఈ పథకం కేవలం ఒక రవాణా సదుపాయం మాత్రమే కాకుండా, పేద మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాల విద్యార్థినుల ఉన్నత చదువులకు కొండంత అండగా నిలిచింది. గతంలో **మిగతా2లో**




## ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం**

**సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన**

**ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని**

**బ్రిక్స్ దేశాల మధ్య పెట్టుబడులు, భాగస్వామ్యం పెరగాలని పిలుపు**

**తెలంగాణ పత్రిక :**ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. **2లో**



## తెలంగాణలో అనలాగ్ పనీర్ పై నిషేధం టీజీసేఫ్ కీలక నిర్ణయం

తెలంగాణలో అనలాగ్, నాన్-డెయిరీ పనీర్ పై ఏడాది పాటు నిషేధం విధిస్తూ టీజీసేఫ్ కీలక నిర్ణయం తీసుకుంది. 10 సెప్టెంబర్ 2026 నుంచి తక్షణమే నిషేధం అమల్లోకి వస్తుందని ప్రకటించింది. **2**

## పాలు, పూలు అమ్మితే ఇన్ని వందల కోట్లు వస్తాయా?

**వర్సిటీ ఖాతాలో రూ.400 కోట్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం! పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణపై క్లారిటీ.!**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేట్ వర్సిటీలు, విద్యాసంస్థల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన అధికారులు తనిఖీల కోసం ఒక ప్రైవేట్ యూనివర్సిటీకి వెళ్తే, ఆ వర్సిటీ ఖాతాలో ఏకంగా రూ.400 కోట్లు ఉన్నట్లు గుర్తించారని సీఎం తెలిపారు. గత కేసీఆర్ హయాంలోని మంత్రికి చెందిన ఆ యూనివర్సిటీ లోపలికి అధికారులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. చివరికి సుప్రీంకోర్టు **2లో**



## నిషేధిత జాబితాలోని కోటి ఎకరాల అంశాన్ని ఎండగడతామనే తమను సభనుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ ఆరోపించారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇందిరమ్మ రాజ్యం భూరాబందులకు స్వర్ణయుగంలా మారిందని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో కేటీఆర్ సమావేశమయ్యారు. బీఆర్ఎస్? ప్రభుత్వ హయంలో 16లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంటే కాంగ్రెస్ వచ్చాక అవి కోటి 16లక్షల ఎకరాలకు చేరిందని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. 22ఏ బాధితులకు తమ పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని **మిగతా2లో**

## ఆర్మీ ఆయుధాల చోరీ



**కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** చోరీకి గురైన ఆయుధాలను (మ్యాగజైన్స్, బుల్లెట్స్, బైనార్కులర్) మాజీ హవాల్దార్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. సంచలనం సృష్టించిన మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో మిస్టరీ వీడింది. 12 ఆయుధాలు, బుల్లెట్లు చోరీ చేసిన కేసులో మాజీ హవల్దార్ మల్లేష్‌ను **మిగతా2లో**

## ఉస్మానియా ఆసుపత్రికి కొత్త రూపు

**వచ్చే ఏడాదికి 2000 పడకలతో సిద్ధం.!**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :**

గతేడాది జనవరి 31న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.2,700 కోట్లతో 32 లక్షల చదరపు అడుగుల్లో హాస్పిటల్? నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది అందుబాటులోకి రానుంది. ఉస్మానియా ఆసుపత్రి పేరు చెబితే ఇరుకు గదులు, పాత భవనాలు, ముక్కుపుటాలు అదిరిపోయే దుర్గంధం గుర్తుకు వస్తాయి. అక్కడ మెరుగైన వైద్య సేవలు అందుతున్నా సౌకర్యాల లేమి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. భవనం పెచ్చులూడి రోగులపైన పడి గాయాలైన సందర్భాలూ ఉన్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగానే గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. భారీ భవంతులు, అత్యాధునిక సౌకర్యాలు, వాక్ వేలు నిర్మిస్తోంది. అన్ని వైపులా రహదారులు, మెట్రో, రోడ్డు కనెక్టివిటీ ఉండేలా చూస్తోంది. దాదాపు ఏడాదిన్నర క్రితం మొదలైన పనులు ఇప్పుడు ఎక్కడి వరకు వచ్చాయి? నిర్మాణం ఏ దశ వరకు వచ్చింది ఎప్పటికి ఈ కొత్త ఆసుపత్రి అందుబాటులోకి రానుంది దశాబ్దాల కల సాకారమయ్యే దిశగా అడుగులు సాగుతున్నాయి. పేదలకు పెద్దమ్మలా సేవలందించిన ఉస్మానియా నయా భవనం శరవేగంగా **మిగతా2లో**

## జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలనే అంశంపై మంత్రులు, బీజేపీ సభ్యుల మధ్య శాసనసభలో వ్షడీవేడీ చర్చజరిగింది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

బీసీ డిక్లరేషన్? అమలు చేస్తామని చెప్పి మోసం చేశారంటూ బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. జనగణనలో భాగంగా పక్కాగా కులగణన చేపట్టాలంటూ శాసనసభ తీర్మానం చేసింది. ఓపెన్ కాలమ్ పెట్టడం వల్ల ఓబీసీల సంఖ్యపై స్పష్టత రాదని ప్రతి కులానికి కోడ్ కేటాయించాలని కేంద్రాన్ని కోరింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా మంత్రులు, బీజేపీ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. జనగణనలో కులగణనకు అనుకూలమా? కాదా? ఏదో ఒకటి చెప్పాలని బీజేపీని అధికార పార్టీ నిలదీయగా బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం చేశారంటూ ఆ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. **2లో**



## అసెంబ్లీ వద్ద దాడి ఎన్‌హెచ్‌ఆర్‌సీ తలుపు తట్టిన బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:**శాసనసభలోకి తమను వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, పోలీసులతో దాడి చేయించి తీవ్రంగా అవమానించారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు దిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)ని ఆశ్రయించారు. తమ ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని **మిగతా2లో**

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవాళికి వరం

**లేక ప్రాణసంకటమైన పెను ముప్పుందా.?**

**తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ పేరు వింటేనే ఒకవైపు వినూత్న విప్లవం, మరొకవైపు గుండెల్లో తెలియని భయం నిండుతున్నాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలోనూ ఏఐ చొచ్చుకుపోతోంది. మానవ ప్రమేయం లేకుండానే క్లిష్ట మైన పనులను క్షణాల్లో పూర్తిచేస్తూ సాంకేతిక ప్రపంచంలో కొత్త చరిత్ర సృష్టిస్తోంది. అయితే, నాణేనికి రెండో వైపులా ఈ సాంకేతిక పరిజ్ఞానం మాన వ ఉనికికే ప్రమాదకరంగా మారుతోందా? **మిగతా2లో**



# తెలంగాణ లో విద్యార్థులకు చదువుకు కొండంత అండ

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే వేలాది మంది ఆడపిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. పల్లెల నుండి గ్రామీణ ప్రాంతాల దాకా, పట్టణాల నుండి నగరాల వరకు ఉదయాన్నే పుస్తకాల బ్యాగులతో బస్సు ఎక్కే ప్రతీ విద్యార్థిని మొహంలో ఇప్పుడు ఒక కొత్త ధైర్యం, ఆనందం కనిపిస్తోంది. ఈ పథకం కేవలం ఒక రవాణా సదుపాయం మాత్రమే కాకుండా, పేద మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాల విద్యార్థినుల ఉన్నత చదువులకు కొండంత అండగా నిలిచింది. గతంలో గ్రామాల నుంచి సమీపంలోని మండల కేంద్రాలకు, పట్టణాల్లోని జూనియర్ కళాశాలలు లేదా డిగ్రీ కాలేజీలకు వెళ్లే విద్యార్థినులు బస్సు పాస్‌లు లేదా రోజూ టికెట్ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చేది. గ్రామీణ ప్రాంతాల నుంచి సమీప పట్టణాలకు వెళ్లే రోజువారీ విద్యార్థినులకు ఛార్జీల రూపంలో నెలకు వెయ్యి నుండి పద్దెనిమిది వందల రూపాయల వరకు ఖర్చయ్యేది. అలాగే దూర ప్రాంతాలకు, నగరం లోపల ప్రయాణించే కాలేజీ విద్యార్థినులకు నెలకు రెండు వేల నుండి రెండు వేల ఐదు వందల రూపాయల వరకు భారమయ్యేది. ఇప్పుడు ఆధార్ కార్డ్ లేదా గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా జీరో టికెట్ పొందుతుండటంతో ఈ మొత్తమంతా తల్లిదండ్రుల జేబులోనే భద్రంగా మిగులుతోంది. ఈ లెక్కన ప్రతి విద్యార్థినికి నెలకు రెండు వేల ఐదు వందల రూపాయల వరకు ఆదా అవుతుండగా, సంవత్సరానికి లెక్కగడితే పది వేల నుండి పాతిక వేల రూపాయల వరకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతోంది. ఇద్దరు లేదా ముగ్గురు ఆడపిల్లలు ఉన్న పేద కుటుంబాల్లో ఒకప్పుడు రవాణా ఖర్చులు భరించలేక చదువులను మధ్యలోనే ఆపేసిన పరిస్థితులు ఉండేవి. కానీ ఈ ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిన తర్వాత విద్యార్థినుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. బస్సు ప్రయాణానికి ఆదా అయిన డబ్బును తల్లిదండ్రులు తమ పిల్లల పుస్తకాలు, యూనిఫారాలు, స్పెషల్ కోచింగ్ లేదా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్ కోసం ఉపయోగిస్తున్నారు. ఇంటర్మీడియట్‌తో చదువు ఆపేద్దామనుకున్న పల్లెటూరి అమ్మాయిలు కూడా ఇప్పుడు సుదూర ప్రాంతాల్లోని డిగ్రీ, పీజీ కాలేజీలలో చేరేందుకు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందనే నమ్మకాన్ని ఈ పథకం నిజం చేస్తోంది. రూపాయి రూపాయి కూడబెట్టుకునే సామాన్య కుటుంబాలకు ఈ ఆర్థిక వెసులుబాటు ఎంతో ఊరటనిచ్చింది. ఉచిత బస్సు పథకం కేవలం ప్రయాణ సౌకర్యానికే పరిమితం కాకుండా, తెలంగాణ ఆడపిల్లల చదువుకు, వారి బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారింది.

## నిషేధిత జాబితాలోని కోటి ఎకరాల అంశాన్ని ఎండగడతామనే తమను సభనుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ ఆరోపించారు

ఇందిరమ్మ రాజ్యం భూరాబందులకు స్వర్ణయుగంలా మారిందని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో కేటీఆర్ సమావేశమయ్యారు.బీఆర్ఎస్? ప్రభుత్వ హయంలో 16లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంటే కాంగ్రెస్ వచ్చాక అవి కోటి 16లక్షల ఎకరాలకు చేరిందని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. 22ఏ బాధితులకు తమ పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితాలో భూములు ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులతో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం అంశంపై సీనియర్‌నేత హరీశ్‌రావు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఒకవైపు సర్?తో ఓటు హక్కు ఉంటుందో లేదనని మరోవైపు 22ఏ తమ భూముల ఎక్కడ పోతాయోనంటూ రాష్ట్రంలోని ప్రజలకు ప్రశాంతత కరవైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి ప్రజల ఆస్తుల్ని కర్పూరంలా కరిగిస్తున్న వైనాన్ని ఎండగడతామని తమను సస్పెండ్ చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యుల కోసం దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ, క్రయవిక్రయాలు అద్భుతంగా పెరిగి ప్రజల ఆస్తులు కూడా పెరిగాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ల్యాండ్ చోరీ నడుస్తోందని కేటీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం భూరాబందులకు స్వర్ణయుగంలా మారిందని తెలిపారు. మంచిరేవుల భూకుంభకోణం ఒక మంత్రి భర్తరఫ్ వరకు వెళ్లిందన్న కేటీఆర్, దేశంలోనే అతి పెద్ద భూకుంభకోణం జరుగుతోందన్నారు.కొంగర కలాన్‌లో వంద ఎకరాల రైతుల భూమిపై కన్నేశారు. ఒక సంస్థకు భూమి కట్టబెట్టి రూ.1000కోట్లు కాజేసే కుట్ర జరుగుతోంది. రెవెన్యూ మంత్రి సారీ అంటే సరిపోదు, రాజీనామా చేయాల్సిందే. భూకుంభకోణంలో రెవెన్యూ మంత్రి పాత్రధారి, సీఎం సూత్రధారి. ముఖ్యమంత్రి కూడా రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుంది. రెండేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయం. ఎవరూ భయపడవద్దు. అందరం ఐక్యంగా పోరాడదాం"- కేటీఆర్?, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు

**భూభారతి పేరుతో భూహారతికి పాల్పడుతున్నారు**

భూభారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్?రావు విమర్శించారు. దశాబ్దాల క్రితం లేఅవుట్లైన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లాయని మండిపడ్డారు. ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారని, మంత్రి పొంగులేటిని స్వయంగా కలిసినా ఫలితం లేదని హరీశ్? ఎద్దేవా చేశారు. 22ఏ పొరపాటు కాదు దురుద్దేశంతో చేసిన దుర్మార్గ పని అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతామని హరీశ్?రావు స్పష్టం చేశారు. తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి భూమి చుట్టూ పరిభ్రమిస్తూ భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారని ఆరోపించారు. మంత్రి పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పేదల ఇళ్లు కూల్చే హైడ్రాకు భూఅక్రమాలు కనిపించవా? అని ఆయన ప్రశ్నించారు. 22 ఏ నుంచి సీఎం ఇల్లు తొలగించినపుడు సామాన్యులవి ఎందుకు తీయడం లేదు? అధికారులు తప్పు చేస్తే వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? వెంటనే 22ఏ జాబితా నుంచి ప్రజల ఆస్తుల్ని తొలగించాలి. 30 శాతం కమీషన్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ చేయాలి. సీఎం రేవంత్‌డ్డికి తెలిసే అంతా జరిగింది. 22ఏలో మొదటి ముద్దాయి రేవంత్‌రెడ్డి, రెండో ముద్దాయి పొంగులేటి. నిషేధిత జాబితా నుంచి ప్రజల ఆస్తులు తొలగించే వరకు పోరాటం చేస్తాం"- హరీశ్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నేత..

## బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు

సంచలనం సృష్టించిన మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో మిస్టరీ వీడింది. 12 ఆయుధాలు, బుల్లెట్లు చోరీ చేసిన కేసులో మాజీ హవల్దార్ మల్లేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఏకంగా 8 లక్షల మొబైల్ నంబర్లను విశ్లేషించిన పోలీసులు.. అనేక కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఆధారాలు, ఫోన్ డేటా ఆధారంగా మల్లేష్‌పై అనుమానం బలపడటంతో.. ప్రత్యేక బృందాలు అతడిని అరెస్ట్ చేశాయి.చోరీ చేసిన ఆయుధాలు, బుల్లెట్లను స్వగ్రామంలో గుంత తీసి పాతిపెట్టినట్లు మల్లేష్ అంగీకరించాడు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు తక్కువ సర్వీస్?తోనే రిటైర్మెంట్ అవ్వాల్సి వచ్చిందనే కోపంతో నేరం చేసినట్లు పోలీసులు తెలిపారు.దేశవ్యాప్తంగా కలకలం రేపిన ఆయుధాల చోరీ గత నెల 31న మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలు, మందుగుండు సామగ్రి చోరీ కలకలం రేపింది. కోట్.. అంటే బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్‌చార్జి వినోద్ విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. బ్రిగేడియర్ ఫిర్యాదుతో బొల్లారం పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ 331(4), 305 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కేసు దర్యాప్తును ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో చేపట్టారు. మద్రాస్ రెజిమెంట్‌లోని కోట్ రూమ్, మ్యాగజైన్ రూమ్ నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి మాయమైనట్లు గుర్తించారు. చోరీకి గురైన వాటిలో నాలుగు ఏకే 47రైఫిళ్లు సహా 12ఆయుధాలు భారీగా బుల్లెట్స్ చోరీకి గురైనట్లు గుర్తించారు.

**రంగంలోకి ఆర్మీ ఇంటెలిజెన్స్, స్టేట్ ఇంటెలిజెన్స్**

కేసు దర్యాప్తులో మిలిటరీ ఇంటెలిజెన్స్, ఆర్మీ అధికారులు, మల్కాజిగిరి ఎస్‌వోటీ, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, తెలంగాణ స్టేట్ ఇంటెలిజెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. కోట్‌కు యాక్సెస్ ఉన్న ప్రతి ఒక్కరి వివరాలు సేకరించారు. క్యూఆర్ టీమ్‌లోని ఆరుగురితో పాటు మరో 16 మందికి యాక్సెస్ ఉన్నట్లు గుర్తించారు. ఏడుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, సెలవుపై ఉన్న 54 మందిని కూడా విచారించారు.డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ నిపుణులతో పాటు.. ఏకంగా 8 లక్షల మొబైల్ నంబర్లను విశ్లేషించి దర్యాప్తు కొనసాగించారు.

# ఉస్మానియా ఆసుపత్రికి కొత్త రూపు

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగ్గానే ఉన్నా, మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు తప్పట్లేదు. కొత్త హాస్పిటల్ నిర్మించాలని దాదాపు 30 ఏళ్లుగా డిమాండ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. మొత్తానికి ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. గతేడాది జనవరి 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా కొత్త ఆస్పత్రి భవన నిర్మాణానికి గోషామహల్‌లో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి దశల వారీగా పనులు కొనసాగుతున్నాయి.

**1910లో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తెచ్చిన ఆసుపత్రి**

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పేద రోగులకు ఉచితంగా నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నాయి. వీటిలో ఉస్మానియా ఆస్పత్రికి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. వందేళ్లకు పైగా రోగులకు సేవలు అందించిన ఘనత ఈ ఆస్పత్రిది. 1910లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ ఉస్మానియా ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చాడు. దంగు సున్నం, గచ్చుతో రెండంతస్తుల్లో దీనిని నిర్మించారు. రోగుల తాకిడి పెరగడం వల్ల పాత భవనం ప్రాంగణంలోనే 1971లో ఓపీ బ్లాక్‌ను, 1992లో కులీ కుతుబ్‌షా బ్లాక్‌ను నిర్మించారు. తొలినాళ్లలో రోజుకు సుమారు 200 మందికి వైద్య సేవలందాయి. ప్రస్తుతానికి రోజూ సుమారు 2 వేల మందికి ఓపీ సేవలు అందుతున్నాయి. 1,100 పడకలు, 22 స్పెషాల్టీ విభాగాలు, ఓటీ థియేటర్లతో రోగులకు సేవలు అందిస్తోంది ఉస్మానియా హాస్పిటల్.గోషామహల్‌లోని పోలీస్ స్టేడియం ప్రాంగణంలో ఆసుపత్రి అయితే నిజాంల కాలంలో నిర్మించిన ఈ భవనం పాతదైపోయింది. 2020లో కురిసిన వర్షాలకు భవనం లోపలికి నీరు చేరడం వల్ల అక్కడి థియేటర్లు, బెడ్స్‌ను కులీ కుతుబ్ షాహీ బ్లాక్, ఓపీ బ్లాక్?లలోకి మార్చాల్సి వచ్చింది. అంతకు ముందే ఎన్నోసార్లు పాత భవన స్థానంలో కొత్త భవనం నిర్మించాలన్న డిమాండ్లు వచ్చాయి. కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచన ముందుకు సాగలేదు. కొత్త హాస్పిటల్ ఎలాగైనా నిర్మించాలన్న ఉద్దేశంతో చంచల్?గూడ, కొత్తపేట, గోషామహల్‌లోని ప్రాంతాలను పరిశీలించింది ప్రభుత్వం. చివరకు గోషామహల్‌లోని పోలీస్ స్టేడియం ప్రాంగణంలో నిర్మించాలని నిర్ణయించింది. గతేడాది శంకుస్థాపన చేసింది. సుమారు రూ.2,700 కోట్లకు పైగా వెచ్చించి 2,000 పడకలతో ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. టెండర్ల విధానంలో మేగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు ఆస్పత్రి నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. అదే ఏడాది దసరా తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తై మెయిల్ సంస్థ నిర్మాణ ప్రక్రియను ప్రారంభించింది. మొత్తం 9 బ్లాక్‌లుగా ఆస్పత్రి నిర్మాణం చేపడుతున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం కొనసాగుతోంది. రోజూ 2 వేల మందికి పైగా సిబ్బంది పని చేస్తున్నారు. వేగంగా పనులు పూర్తి చేసేందుకు భారీ యంత్రాలు వినియోగిస్తున్నారు. అవసరమైన చోట అత్యాధునిక మెషీన్‌లనూ వాడుతున్నారు. ఇంజినీర్‌లు చెబుతున్న దాని ప్రకారం 2027 డిసెంబర్ నాటికి ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే అవకాశముంది. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ఆస్పత్రికి సంబంధించి చికిత్స అందించేందుకు గానూ 4 మెయిన్ బిల్డింగ్స్ అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. వీటిలో ఒక్కో భవనంలో వాహనాల పార్కింగ్ కోసం రెండు సెల్లార్లు కేటాయించనున్నారు. జీ ప్లస్ 12 ఫ్లోర్లను నిర్మించనున్నారు. 2 వేల కార్లు పార్క్ చేసేందుకు వీలుగా పార్కింగ్ వ్యవస్థను రూపొందిస్తున్నారు.

## జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలనే అంశంపై మంత్రులు, బీజేపీ సభ్యుల మధ్య శాసనసభలో వ్షడీవేడీ చర్చజరిగింది..

బీసీ డిక్లరేషన్? అమలు చేస్తామని చెప్పి మోసం చేశారంటూ బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.జనగణనలో భాగంగా పక్కాగా కులగణన చేపట్టాలంటూ శాసనసభ తీర్మానం చేసింది. ఓపెన్ కాలమ్ పెట్టడం వల్ల ఓబీసీల సంఖ్యపై స్పష్టత రాదని ప్రతి కులానికి కోడ్ కేటాయించాలని కేంద్రాన్ని కోరింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా మంత్రులు, బీజేపీ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. జనగణనలో కులగణనకు అనుకూలమా? కాదా? ఏదో ఒకటి చెప్పాలని బీజేపీని అధికార పార్టీ నిలదీయగా బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం చేశారంటూ ఆ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

**కాంగ్రెస్, బీజేపీ మధ్య వాడీవేడి చర్చ**

కేంద్రం చేపట్టిన జనగణనలో కులగణనను శాస్త్రీయంగా చేయాలంటూ అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ అంశంపై అధికార పార్టీ సభ్యులు చర్చను ప్రారంభించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టడం వల్లే కేంద్రంలో మోదీ సర్కార్ కూడా ఒప్పుకోవాల్సి వచ్చిందని అన్నారు. కులగణనలో ఓపెన్ కాలమ్ పెట్టడం వల్ల ఓబీసీ జనాభాపై కచ్చితమైన గణాంకాలు తెలిసే అవకాశం లేదని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. బీజేపీ తరఫున మాట్లాడిన పాయల్ శంకర్ దేశాన్ని ఎక్కువకాలం పాలించిన కాంగ్రెస్ ఎందుకు కులగణన చేపట్టలేదని ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యాఖ్యల్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన కనిపించడం లేదా అని నిలదీశారు. “ఇందిరమ్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక సర్వే చేశాం. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించాం. ఎక్కడ కులగణన జరిగినా తెలంగాణ మోడల్ ఆదర్శమని చెబుతున్నారు. జనగణనలో కులగణను కేంద్రం పొందుపరుస్తోందని ఆశించాం. జనగణనలో కులగణన చేయకుండా ప్రజలను మోసగిస్తున్నారు"-భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రిసభ నుంచి వాకౌట్ చేసిన బీజేపీ బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ తర్వాత మోసం చేసిందని పాయల్ శంకర్ విమర్శించగా మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో బీజేపీ-ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బీసీ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేసిన మీరా మాట్లాడేదని ఏలేటి విమర్శించగా బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా ఎందుకు తొలగించారని పొన్నం ప్రశ్నించారు. జనగణనలో కులగణనకు అనుకులమా.? వ్యతిరేకమా? ఏదో ఒకటి చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు బీజేపీని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయనుందుకు నిరసనగా బీజేపీ వాకౌట్ చేయగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ పార్టీ తీరును తీవ్రంగా ఖండించారు. అనంతరం జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని ఓపెన్ కాలమ్ కాకుండా ఓబీసీలకు ప్రతి కులానికి ఒక కోడ్ కేటాయించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.

## పాలు, పూలు అమ్మితే ఇన్ని వందల కోట్లు వస్తాయా?

గత కేసీఆర్ హయాంలోని మంత్రికి చెందిన ఆ యూనివర్సిటీ లోపలికి అధికారులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. చివరికి సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనిఖీలకు అనుమతించలేదని ధ్వజమెత్తారు. “ఇంత భారీ మొత్తంలో సొమ్ము ఎక్కడి నుంచి వచ్చింది? దోచుకున్నారా? పాలు, పూలు అమ్మితే ఇన్ని వందల కోట్ల డబ్బులు వస్తాయని నాకు ఇప్పటివరకు తెలియదు” అంటూ సభలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణపై జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పాలిటెక్నిక్‌లను ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందనే వార్తలు వంద శాతం పచ్చి అబద్ధమని తెల్చిచెప్పారు. గతంలో పాలిటెక్నిక్ కళాశాలల్లో సగం సీట్లు కూడా నిండేవి కావు అని, కానీ తమ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది ఏకంగా 95 శాతం సీట్లు నిండాయని గణాంకాలతో సహా వివరించారు. ఏటీసీలు ప్రైవేటీకరణ అయ్యాయా అని ప్రశ్నించిన సీఎం, పాలిటెక్నిక్‌ల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే అపోహలు సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలలు ఇప్పటివరకు ఎలా ఉన్నాయో అలాగే కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## తెలంగాణలో అనలాగ్ పనీర్ పై నిషేధం టీజీసేఫ్ కీలక నిర్ణయం

తెలంగాణలో అనలాగ్, నాన్-డెయిరీ పనీర్ పై ఏడాది పాటు నిషేధం విధిస్తూ టీజీసేఫ్ కీలక నిర్ణయం తీసుకుంది. 10 సెప్టెంబర్ 2026 నుంచి తక్షణమే నిషేధం అమల్లోకి వస్తుందని ప్రకటించింది. తెలంగాణలో నకిలీ పనీర్? తయారు చేస్తున్న కల్తీరాయుళ్లకు టీజీసేఫ్ షాకింగ్ వార్త చెప్పింది. అనలాగ్, నాన్-డెయిరీ పనీర్‌పై ఏడాది పాటు నిషేధం విధిస్తూ టీజీసేఫ్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా చర్యలు చేపట్టినట్లుగా తెలుస్తోంది. ఇటీవల టీజీసేఫ్? నిర్వహించిన తనిఖీల్లో భారీగా అనలాగ్ పనీర్ బయటపడిన విషయం తెలిసిందే

## అసెంబ్లీ వద్ద దాడి ఎన్‌హెచ్‌ఆర్‌సీ తలుపు తట్టిన బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు

తమ ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషన్ సభ్యురాలు విజయ భారతికి ఫిర్యాదు సమర్పించారు. ఈ భేటీలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఘర్షణ పూరిత వాతావరణాన్ని, పోలీసుల ప్రవర్తనను వారు కమిషన్‌కు సమగ్రంగా వివరించారు. జుట్టు పట్టుకుని లాగారు: సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు అనంతరం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ వద్ద మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా తన జుట్టు పట్టుకుని లాగుతూ పోలీసులు అరాచకం సృష్టించే యత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల కీచకంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు. చట్టసభల్లోకి వెళ్లకుండా తమను అడ్డుకునే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేల వద్ద మగ పోలీసులను, పురుష ఎమ్మెల్యేల వద్ద మహిళా పోలీసులను మోహరించి ప్రభుత్వం శిఖండి రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ ఘటనపై సభలో మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, డీజీపీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని తెలిపారు. మాపైనే దాడులు చేసి, మా నేతలపైనే కేసులు పెట్టారు ఈ ఘటన ఒక కుట్రలో భాగంగానే జరిగినట్లు అర్థమవుతోందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేలను తోసేస్తే కిందపడిపోగా వాళ్లను తొక్కేశారని చెప్పారు. ఈ తోపులాట కారణంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి బీపీ పెరిగి అస్వస్థతకు గురయ్యారని, పలువురు శాసనసభ్యులకు దెబ్బలు తగిలాయని వెల్లడించారు. తమపై దాడులు చేయడమే కాకుండా, తమ నాయకులపైనే లైంగిక వేధింపుల కేసులు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీ లోపలికి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో తమ వాదన వినడానికి సిద్ధంగా లేరని, బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్?హెచ్?ఆర్?సీకి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవాళికి వరం... లేక ప్రాణసంకటమైన పెను ముప్పుందా.?

ఐటీ రంగంలో లయాఫ్స్: కొన్ని వందల మంది చేసే పనులను ఒక్క ఏఐ టూల్ చేసేస్తుండటంతో కంపెనీలు భారీగా ఉద్యోగాల కోత విధిస్తున్నాయి.

పరిశ్రమలు - ఆటోమేషన్: తయారీ, వైద్యం, బ్యాంకింగ్ రంగాలలో కూడా మనుషుల అవసరం గణనీయంగా తగ్గిపోతోంది. ఇది భవిష్యత్తులో తీవ్ర నిరుద్యోగానికి దారితీసే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

డిజిటల్ నేరాలు: డీప్‌ఫేక్‌ల రూపంలో అదృశ్య శత్రువు ఏఐతో ముడిపడి ఉన్న మరొక పెద్ద ప్రమాదం సైబర్ నేరాలు మరియు సైబర్ భద్రత. డీప్‌ఫేక్ సాంకేతికతతో వ్యక్తుల రూపాలను, గొంతులను హూబహూ అనుకరిస్తూ సైబర్ క్రిమినల్స్ తీవ్ర అరాచకాలకు పాల్పడుతున్నారు. వ్యక్తిగత భద్రత: సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ఎవరి ఫోటోలు, వీడియోలనైనా సులువుగా మార్చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. ఆర్థిక మోసాలు: గొంతును క్లోనింగ్ చేసి అత్యవసరాల పేరిట బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం పరిపాటిగా మారింది. రాజకీయ విచ్ఛిన్నం: ఎన్నికల సమయంలో నకిలీ వార్తలు, తప్పుడు వీడియోలను వ్యాప్తి చేసి ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానవ సంబంధాలు మరియు సృజనాత్మకతపై ప్రభావం ఏఐ వల్ల మానవ మేధస్సు మరియు సృజనాత్మకత క్రమంగా తగ్గిపోయే అవకాశం ఉందనే విశ్లేషణలు ఉన్నాయి. ప్రతీ దానికి ఏఐ పైనే ఆధారపడటం వల్ల మనుషులలో సొంతంగా ఆలోచించే శక్తి, విమర్శనాత్మక దృక్పథం క్షీణిస్తాయి. పైగా, రోజురోజుకీ వర్చువల్ అసిస్టెంట్లు, చాట్‌బాట్‌లతో సమయం గడపడం మానసిక ఒంటరితనానికి దారితీస్తోందని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అసలు సినిమా ముమ్ముందు ఉందా..? ఇప్పటివరకు మన చూసింది ఏఐ ప్రారంభ దశ మాత్రమే. రాబోయే రోజుల్లో సూపర్‌ఇంటెలిజెన్స్ సాధిస్తే, యంత్రాలు తమంతట తామే నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటాయి. ఒకవేళ ఏఐ స్వయంప్రతిపత్తి సాధిస్తే మానవుల నియంత్రణ తప్పిపోతుందా? అన్నది శాస్త్రవేత్తలను సైతం వణికిస్తున్న ప్రధాన ప్రశ్న. సాంకేతికత అనేది మానవుడి పురోగతికి ఉపయోగపడే ఆయుధం కావాలి గానీ, మానవాళిని బానిసగా మార్చే పెనుభూతం కాకూడదు. ప్రభుత్వం, సాంకేతిక దిగ్గజాలు తక్షణమే స్పందించి ఏఐ వినియోగంపై కఠినమైన చట్టాలు, నిబంధనలు తీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంకేతికతను ఒక హద్దులో ఉంచినప్పుడే మన భవిష్యత్తు సురక్షితం.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి







-మార్చి 2027 నాటికి ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి చేయాలి

-ప్రారంభం నాటికే అన్ని పరికరాలతో ప్రజలకు వైద్య సేవలు అందించేలా సిద్ధం చేయాలి

-జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, పునరుద్ధరణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

-ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైపుణ్యాలు అందేలా బోధించాలి

-విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఒప్పందంలో నిర్దేశించిన గడువు మేరకు మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ, పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధనకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ఆసుపత్రి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవన పనులను ఒప్పందంలో నిర్దేశించిన గడువు మేరకు మార్చి 2027 నాటికి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి భవన నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వైద్య పరికరాలను ఏర్పాటు చేసి, విద్యుత్, నీరు, ఇతర అనుబంధ సౌకర్యాల పనులను సైతం పూర్తిచేయాలని సూచించారు.ఆసుపత్రి భవనం ప్రారంభించే నాటికే అన్ని విభాగాలు, పరికరాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని, ప్రారంభం నుంచే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**జూనియర్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలి**

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, చేపట్టిన పునరుద్ధరణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా పనులను వేగవంతం చేయాలని, నాణ్యతతో పాటు నిర్ణీత గడువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైపుణ్యాలు**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, వారి విద్యా స్థాయిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యాపరమైన పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలోగా సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు అదనపు బోధన, అవసరమైన సహాయాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని తెలిపారు.పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ పర్యటనలో టీజీఎంఐడీసీ విశ్వప్రసాద్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

-విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

-ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

-నిధుల వినియోగానికి సంబంధించి సమగ్రంగా పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

-ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధిసెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )



ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను జిల్లాలో ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధుల వినియోగంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను ఎంత మేరకు, ఏయే రంగాల్లో సమర్థవంతంగా వినియోగించవచ్చనే అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాకు అందుబాటులో ఉన్న ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యా రంగం, వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత**

ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటి అభివృద్ధికి సీఎస్ఆర్--సీడీ నిధులను వినియోగించేలా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతులకు సంబంధించిన అవసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

**నిధులను సమర్థవంతంగా వినియోగించాలి**

ఎన్టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులు వృథా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా అత్యంత సమర్థవంతంగా వినియోగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు చేపట్టగల పనులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి తదుపరి చర్యలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీఎస్ఆర్--సీడీ నిధుల ద్వారా చేపట్టే పనులు ప్రజలకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, సీపీఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరణం పొంచి ఉంది జాగ్రత్తా

-ఓ మానవుడా !జీవిత మర్మాన్ని తెలుసుకో

-షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు.

కొత్తగూడెం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక





“మన ఈ జీవితం శాశ్వతం కాదు. మనసంతా ఏదో ఒక రోజు మరణించి మట్టి పాలు కావాల్సిందే . ఇక్కడ మనం చేసుకున్న మంచే మన వెంట వస్తుంది” అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా నేడు మేదర బస్తి, గణేష్ టెంపుల్ పరిధిలో కల “మస్జీద్ ఏ వహీద్ “ జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, మనిషి మరణానంతరం ఇక్కడ చేసిన ప్రతి పనికి సమాధానం చెప్పుకోవాలి అన్న నిజాన్ని మరచి జీవిస్తున్నారు అని ఫలితం గా సమాజం లో మంచి మానవతా విలువలు లేకుండా పోతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చిన నాడు తెచ్చింది ఏమి లేదని పోయే నాడు పట్టుకుని పోయేది లేదని తెలిసినా, అధర్మాలకు, అన్యాయాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అని అన్నారు. జాగ్రత్త ఇక్కడ చేసిన ప్రతి పనికి ఫలితం అనుభవించక తప్పదు అని ఇస్లాం బోధిస్తుంది. మంచి మానవతా విలువలు కలిగిన జీవించాలి అని ఇతరులకు మంచి చేయకపోయినా ఫర్వాలేదు కానీ చెడు చేయరాదని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు అని అన్నారు. ఇటీవలే అకస్మాత్తుగా వచ్చిన వరదలు, ప్రమాదాలు మనకు మన నిజ జీవిత మర్మాన్ని గుర్తు చేస్తున్నాయని అన్నారు. క్షణికమైన ఈ మాయా జీవితాన్ని గుర్తించి ప్రతి నిమిషం మంచి వారిగా జీవించాలని ఖురాన్ లో అల్లాహ్ సెలవిచ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ ఇమామ్, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దాని. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో బీసీ కాలమ్ కోసం ధర్మ పోరాట దీక్ష

-కొత్తగూడెంలో బీసీ జేఏసీ ఆందోళన




కొత్తగూడెం , సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక ):

దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమును చేర్చి, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం – బీసీ జేఏసీ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఈరోజు “బీసీల ధర్మ పోరాట దీక్ష” చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా మల్లెల రమణాధం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు గౌడ్, జిల్లా అధ్యక్షులు అక్కినేని ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగని శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు మాద శ్రీరాములు, రంగారావు, బొగ లక్ష్మి, కవిత, సుజాత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జిల్లా నాయకులు కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ... దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను జనగణనలో విస్మరించడం వల్ల రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. బీసీ కాలమ్ ను చేర్చి, కులాల వారీగా శాస్త్రీయ లెక్కలు తీయాలని, ప్రతి కులానికి యూనిక్ కోడ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అంకినీడు ప్రసాద్ జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం.

## తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా టి. అభిషేక్ గౌడ్ నియామకం.

రాజేంద్ర నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 11,తెలంగాణ పత్రిక.



నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా టి. అభిషేక్ గౌడ్ నియమితులయ్యారు. శంషాబాద్ ప్రాంతానికి చెందిన టి. అభిషేక్ గౌడ్ గత ఆరు సంవత్సరాలుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మరియు NSUI సంస్థలో క్రియాశీలకంగా పనిచేస్తూ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో విద్యార్థి సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం, సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర NSUI రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా టి. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, ఎన్ ఎస్ యూ ఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ కి, ఎన్ ఎస్ యూ ఐ జాతీయ అధ్యక్షులు వినోద్ ఝాకర్ కి, తెలంగాణ కాంగ్రెస్, NSUI రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు, యువత అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## గ్రామపంచాయతీ నిధులపై ఫ్రీజింగ్ ఎత్తి వేసినందుకు కృతజ్ఞతలు

-సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ కుమార్

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



టేక్మాల్ గ్రామపంచాయతీల నిధులపై విధించిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయడంతో పాటు, పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ట్రెజరీలో కాకుండా నేరుగా గ్రామపంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే అవకాశం కల్పించడం హర్షణీయం. అని బోద్మాట్ పల్లి గ్రామ సర్పంచ్ అవినాష్ న్నారు అలాగే పంచాయతీరాజ్ చట్టం--2018 సవరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం ద్వారా గ్రామపంచాయతీలకు మరింత ఆర్థిక స్వేచ్ఛ, అభివృద్ధికి అవసరమైన వెసులుబాటు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రంలోని సర్పంచుల తరఫున స్వాగతిస్తున్నాము. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ రాష్ట్రంలోని సర్పంచులందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ, నిధుల వినియోగంలో మరింత పారదర్శకత మరియు స్వేచ్ఛ కల్పించడం గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా చేపట్టేందుకు ఈ నిర్ణయాలు ఉపయోగపడతాయి. అని తెలిపారు అదేవిధంగా భవిష్యత్తులో కూడా గ్రామపంచాయతీల నిర్ణయాధికారాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## శంకరపట్నం మండలంలోని గద్దపాకలో విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11 శంకరపట్నం

గద్దపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు, షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కొయ్యడ పరశురాములు, జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ రమేష్, ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ అనిత విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరవుతూ విద్యలో రాణించాలని వారు సూచించారు.

## గుడాటిపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఏర్పాటు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

శంకరపట్నం మండలంలోని గుడాటిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనూష భాస్కర్ ఉపసర్పంచ్ సుభాష్ రెడ్డి ప్రజల సమక్షంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. రెండేళ్ల కాలపరిమితితో ఏర్పాటైన కమిటీ ఆలయ అభివృద్ధి, నిర్వహణ, నిత్య పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించనుంది. కమిటీ చైర్మన్‌గా కుంట శంకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా బోడ తిరుపతిరెడ్డి, గ్రామ ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మామిడి గంగా శంకర్, గుర్రం శ్రీధర్‌రెడ్డి, బూడుతుల తిరుపతి, అన్నాడి చుక్కారెడ్డి, మధ్యల రాజు, కటిపల్లి భాస్కర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని



తానూర్:11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముధోల్ సిఐ రవీం దర్ నాయక్ అన్నారు. శుక్రవా రం తానూర్ మండల కేంద్రం లోని ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని ఆయా గ్రామ మండప నిర్వాహకులకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. అలాగే ఎస్సై షేక్ జుబేర్ మాట్లాడుతూ మండపాల వివరాలను ఇంటిమేషన్ ఫామ్ లింక్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డీజే నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతి లేకుండా డీజే నిర్వహించకుండా, నిబంధనలు మేరకు సౌండ్ ఉపయోగించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు. మహారాష్ట్ర డీజేలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పాటిల్, ఎంపీడీవో శ్రీధర్, ఎం పీ ఓ అమీర్ ఖాన్,తానూర్ ఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి, కార్యదర్శి షఫీ, మండలంలోని సర్పంచులు, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు,ఆయా గ్రామ మండపాల నిర్వాహకులు, డీజే యజమాన్యులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి







**-నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**

**-నిమజ్జన పాయింట్ల వద్ద బ్యారికేడ్లు, క్రేన్లు, గజ ఈతగాళ్లు, వైద్య శిబిరాలు సిద్ధం చేయాలి**

**-నిమజ్జన మార్గాల్లో రోడ్డు మరమ్మతులు, విద్యుత్, కేబుల్ సమస్యలను ముందుగానే పరిష్కరించాలి**

**-నాలుగు పట్టణాల్లో మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలి**

**-గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన పాయింట్ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత, నిమజ్జన మార్గాలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.

**నాలుగు పట్టణాల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించాలి**

జిల్లాలోని నాలుగు పట్టణ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై మున్సిపాలిటీ స్థాయిలో సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో ముందుగానే పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, నిమజ్జన మార్గాల్లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.

**నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు**

నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేర బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ల మరమ్మతులు చేసేందుకు మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం రోజున ఉదయం నుంచే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విద్యుత్, కేబుల్ సమస్యలు ముందుగానే పరిష్కరించాలి**

గణేష్ విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్‌కు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. విగ్రహాల తరలింపు మార్గాల్లో అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని, ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను సరిచేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన గణేష్ విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

**గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే సమన్వయం చేసుకుని వారికి షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రొటోకాల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాలు, చెరువుల వద్ద ప్రభుత్వ, ప్రైవేట్ అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

**మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించాలి**

నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిమజ్జనం పూర్తయ్యే వరకు పరిశుభ్రతను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ అన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు.

**మద్యం విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా**

నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలకు అవకాశం లేకుండా మద్య నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన మార్గాల్లో మద్యం దుకాణాలు, ఇతర దుకాణాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు**

గణేష్ విగ్రహాల తరలింపు సమయంలో రోడ్లపై సంచరించే పశువుల వల్ల ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గతంలో రాత్రివేళ విగ్రహాల తరలింపు సమయంలో ఆవులు, ఎద్దులు రోడ్లపైకి రావడం వల్ల దీపాలు లేదా విగ్రహాలు పడిపోయిన ఘటనలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయాన్ని ప్రస్తావించారు. ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్లపై పశువులు సంచరించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**స్వీయ నియంత్రణతో ప్రశాంతంగా నిమజ్జనం**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసు, ఇతర శాఖల అధికారులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16 న తొర్రూర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**-సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు**

పాలకుర్తి/తొర్రూర్ (తెలంగాణ పత్రిక (ప్రతినిధి
పున్నం సారయ్య



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూర్ మండల కౌన్సిల్ సమావేశం మరియు గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో గణపురం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లా డుతూ తొర్రూర్ పట్టణాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 11 నుండి 17 వరకు ఘనంగా నిర్వహించాలని అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సెప్టెంబర్ 16 న తొర్రూర్ మండలంలోని అమ్మాపురం, కంటయపాలెం వెంకటాపురం, హరిపిరాల, తొర్రూర్ లలో 25 నుంచి 30 మోటార్ సైకిల్ తోని ర్యాలీగా నిర్వహించి సమరయోధుల స్తూపంల కు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుంది ఈ సందర్భంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వేలాది మందిని బలి ఇచ్చి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోరాటం సల్పిందన్నారు నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా పోరాడి సాయుధ పోరాటంలో ఉద్యమం నిర్వహించిందన్నారు నాడు తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడి తెలంగాణ రావడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు జిల్లాలో వార్షికోత్సవాలను సిపిఐ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శిలు బూరుగు యాదగిరి, మందపురి శ్యాము,బొల్లు శీను, పేర బోయిన క్రాంతి కుమార్, గూడెల్లి ఎల్లయ్య, మంగళపల్లి చంద్రయ్య, యాకయ్య, వలసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోతుల బెడద నుంచి నివారణకై పటిష్ట చర్యలు

**-జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలో కలిసి సుమారు 6,500 కోతులు ఉన్నట్లు అంచనా**

**-ఉద్యమంలా సమగ్ర కార్యచరణ చర్యలు**

**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11

కోతుల బెడద నుంచి ప్రజలకు, రైతులకు ఉపశమనం కల్పించే దిశగా మున్సిపల్ కమిషనర్స్ పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి నర్సాపూర్, తూప్రాన్ మెదక్ మున్సిపల్ కమిషనర్స్ తో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. కోతుల బెడద నివారణకు గత సమావేశంలో చేర్పించిన అంశాలపై తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెదక్ లో సుమారు 3,000 వేల కోతులు, అలాగే నర్సాపూర్లో 2వేల కోతులు, తూప్రాన్ లో 1000, రామాయంపేట మున్సిపాలిటీలో 500 కోతులు కలవని మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేసినట్లు కలెక్టర్ వివరించారు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో చేపట్టి కోతులను పట్టి నిర్మల్ జిల్లాకు తరలించి ఆపరేషన్ అనంతరం ఆ జిల్లాలోనే వదిలి వేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నిర్మూలన ప్రజలకు రైతులకు ఉపశమనం కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. కోతుల బెడద నియంత్రణను ఒక ఉద్యమంలా చేపట్టి దశలవారీగా ముందుకు సాగితే జిల్లాలో సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఇందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు. రైతులు, ప్రజలకు కోతుల బెడద నుంచి ఉపశమనం కల్పించి మెదక్ జిల్లాను కోతుల నియంత్రణలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీ ఎఫ్ ఓ జోజి, డిపిఓ యాదయ్య,మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాటం అజరామరం - నయా రాచరిక పాలకులపై ఉద్యమిద్దాం

-సాయుధ పోరాటంలో కాషాయ పాత్ర శూన్యం: సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా
-ఘనంగా ప్రారంభమైన సాయుధ పోరాట వారోత్సవాలు

సుజాతనగర్/ కొత్తగూడెం : (సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక)



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర అజరామరమైనదని, నాటి వీరోచిత పోరాటాల స్ఫూర్తితో నేటి నయా రాచరిక పాలకులపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామంలో చారిత్రక తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సభ ఘనంగా జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేత రావి నారాయణరెడ్డి స్థూపం వద్ద పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు, దేశ్ ముఖ్ ల భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన కొనియాడారు. వెట్టిచాకిరీ విముక్తి కోసం, భుక్తి కోసం, 'దున్నేవాడికే భూమి' హక్కు కోసం వేలాది మంది కమ్యూనిస్టు యోధులు రక్తతర్పణం చేసి పేదలకు భూములు పంచిపెట్టారని గుర్తుచేశారు. ఆనాడు కమ్యూనిస్టుల రక్తంతో లిఖించబడిన మహోజ్వల పోరాట చరిత్రలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల పాత్ర ఇసుమంత కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. నాడు నయాపైసా త్యాగం చేయని మితవాద శక్తులు, నేడు సాయుధ పోరాటాన్ని హైజాక్ చేసేందుకు తెగబడటం సిగ్గుచేటని విమర్శించారు. వర్గ పోరాటాన్ని హిందూ-ముస్లిం గొడవగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. అమరుల ఆశయాలు నేటికీ నెరవేరలేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం సమరశీల ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులగూడెంలోని సాయుధ పోరాట యోధులు కొమరి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభకు కొమరి హన్మంతరావు అధ్యక్షత వహించారు. ఇందులో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, జి. వీరాస్వామి, కందుల భాస్కర్, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, కె. రత్నకుమారి, వర్క అజిత్, నాయకులు ఎండీ యూసుఫ్, సత్యనారాయణ చారి, దండు నాగేశ్వర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు భూక్యా శాంతిశ్రీ, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, నిమ్మల రాంబాబు, వై.ఎస్. గిరి, మల్లేష్, కేశవరావు, పొదిలి శ్రీను, గోరెంట్ల ధర్మ, కున్సోత్ శంకర్, కొమరి కృష్ణ, షాహీన్, మేదిని లక్ష్మి, కైసర్, షమీమ్, శ్రీను, రమేష్, కత్తి వెంకన్న, బాలు, లక్ష్మయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల, ఆదిలాబాద్‌లో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



ఆదిలాబాద్, సెప్టెంబర్ 11ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల, ఆదిలాబాద్‌లో గ్రీన్ క్లబ్ కార్యకలాపాల్లో భాగంగా పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. వై. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సహజ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత గణేశ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి), రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉన్నందున, సహజ మట్టి విగ్రహాలను వినియోగించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల విభాగాధిపతి డా. జి. మంజులత మాట్లాడుతూ, సెలబ్రేట్ ఫేత్ విత్ ఎన్విరాన్మెంటల్ రెస్పాన్సిబిలిటీ) అనే సందేశంతో గణేశ ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. గణేశ ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నీటి వనరులు, జలచరాలు మరియు ప్రకృతి పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, జలచరాల రక్షణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలోని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. జి. అనిత, డా.డి.కుమారస్వామి, డా.సుధాన్షు కస్బె, డా.ఎం. సునీల్ కుమార్, డా.అనిల్ కుమార్, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ సాధనాలు ప్రతి గ్రామంలో సమకూర్చి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలి

ఓదెల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక





ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో వ్యాయామం చేసే పరికరాలు సమకూర్చి ప్రజల విలువైన జీవితాలను. సంపూర్ణ ఆరోగ్యం కోసం సహకరించాలని పలువురు కోరుతున్నారు. ఉదయాన్నే లేచి ఈ వ్యాయామం చేయడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు మధుమోహన్ అధిక రక్తపోటు ఉభకాయం థైరాయిడ్ రక్తంలో కొలెస్ట్రాల్ లాంటి జీవనశైలి వ్యాధులు ఈ వ్యాయం వల్ల తగ్గుతాయని. దీనివల్ల గ్రామాల ప్రజలకు ఎంతో విలువైన ఆరోగ్యాన్ని అందించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా తమ గ్రామంలోనే ఉంటే రోజు ఉదయాన్నే లేచి వ్యాయములు చేస్తే ఆరోగ్యం కుదుటపడుతుందని . అనేక వ్యాధులకు హాస్పిటల్ కి వెళ్లి విపరీతమైన ఖర్చులు పెట్టిన ఇలాంటి ఆరోగ్యం దొరకదని. కేవలం ఉదయం వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని నిపుణులు చెప్తున్నారు అని పలువురు కోరుతున్నారు ప్రతి గ్రామంలో ఇలాంటి ఏర్పాటు చేస్తే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని పలువురు కోరుచున్నారు ఎన్నికల సమయంలో విపరీతమైన లిక్కర్ ఇచ్చి ప్రజలను అనారోగ్యాల పాలు చేసే బదులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యం ప్రసాదించేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని దీని ద్వారా ఆరోగ్యవంతమైన గ్రామంగా తయారవుతుందని పలువురు కోరుతున్నారు వెంటనే అధికారులు మరియు గ్రామములో ఉన్న సర్పంచులు ఇలాంటి సమకూరుస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పలువురు కోరుతున్నారు

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-ప్రొటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్,11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఈనెల 17 నా నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో, పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించి వేదిక, ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్, ఇతర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అనుసరించాల్సిన నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి తాగునీరు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తమ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ గౌరవ వందనం, బందోబస్తు తదితర అంశాలపై పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డి ఆర్ ఓ పాండు, డీఆర్డీఓ పీడీ దామోదర్ రెడ్డి, జడ్పీ సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన కార్మిక నాయకులు

రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక,



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ని ఏర్పాటు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వనంపల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం, సిపిఐ పార్టీ శంషాబాద్ మండలం కార్యదర్శి నర్రా గిరి తెలంగాణ రాష్ట్ర మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబును కలసి మినిస్టర్ కోటర్స్ లో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి జీవనో ఉపాధి కోసం శంషాబాద్ కు వేలాదిగా కార్మికులు వలస వచ్చి నివసిస్తున్నారు. లేబర్ అడ్డాల దగ్గర ఉపాధి లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేల మంది కార్మికులు ఉన్నందున శంషాబాద్ లోనీ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఐదు రూపాయల భోజనాన్ని (ఇందిరమ్మ క్యాంటీన్) ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబు ని కోరినట్లు తెలిపారు. అందుకుగాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి శంషాబాద్ లో ఐదు రూపాయల భోజనాన్ని ఏర్పాటు చేసే విధంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు .

## శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమక పత్రం అందుకున్న చిలకమర్రి మహేందర్

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి చేతులమీదుగా చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. సందర్భంగా చిలకమర్రి మహేందర్ మాట్లాడుతూ శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కి , కృతజ్ఞతలు తెలియజేశారు .కాంగ్రెస్ పార్టీ తన పై ఉంచిన నమ్మకాన్ని, అప్పగించిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు .కార్యకర్తే పార్టీకి వెన్నెముక అనే స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానన్నారు . శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు .

## తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు



కామారెడ్డి ,సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో కి జిల్లా బిజెపి నాయకులువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ మగ్గి పోయిందని మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన సైనిక చర్య వల్ల 1948 సెప్టెంబర్ 17 న నియంత నిజాం పాలన నుండి తెలంగాణాకి విమోచనం కలిగిందని నాటి నిజాం రజాకర్ల ఆకృత్యాల వల్ల ఎంతో మంది ధన, మాన ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని నాటి గాయపు గుర్తులు నేటి సమాజానికి తెలిసేలా సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ, కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గత బి ఆర్ ఎస్ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను ప్రజలకు తెలియకుండా చేస్తున్నాయని అన్నారు.

# కరీంనగర్ రూరల్ మండలంలో ఎస్‌జీఎఫ్ బాలుర క్రీడా పోటీలు

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 11

కరీంనగర్: రూరల్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ బాలుర క్రీడా పోటీలు శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు తదుపరి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారు. సుమారు 500 నుంచి 700 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అలంకి వాసవి గారు కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బస్నీలాల్ గారు హాజరై క్రీడాకారులను అభినందించి, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బస్నీలాల్ గారిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. మండల క్రీడల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల నిర్వహణలో పీడీలు కట్ట సంతోష్, శ్రీనివాస్, దానియల్, రాజు, పీఈటీలు మమత, రజినీ అస్లాం, రాజు, అంజయ్య, వెంకటేష్, అలాగే సౌజన్య, అశోక్ తదితరులు పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన కలెక్టర్



కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల వినియోగం ఎంతో అవసరం అని మట్టి గణపతుల ప్రతిమలను కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతుల ప్రతిమలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి గణేష్ ప్రతిమల వితరన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించినవారవుతారని తెలిపారు. ప్రజల్లో పర్యావరణహిత వినాయక విగ్రహాల వినియోగంపై మరింత అవగాహన కల్పించేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి. టిజివో అధ్యక్షులు డాక్టర్ ఆర్ దేవెందర్ ముల్క నాగరాజు బద్దం సాయిరెడ్డి మామిళ్ల చక్రధర్ మరియు కలెక్టరెట్ ఉద్యోగులు జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు షూలు పంపిణీ సర్పంచ్ విజయ నాగరాజు



ఓదెల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని హరిపురం పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ గ్యార వేణ విజయ నాగరాజు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులందరికీ షూలు. పంపిణీ చేసినట్టు తెలిపారు అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం చేశారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ విద్యార్థులకు షూలను అందజేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగాప జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన హరిపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి ఎంపిక కావడం చాలా సంతోషమైన విషయమని అన్నారు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, పావని, హేమలత, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, ముప్పు రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించా

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతీయ పోషణ మాస శీ కార్యక్రమాలు నిర్వహించాలని,మన అంగన్‌వాడీ మనందరి బాధ్యత నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా జాతీయ పోషణ మాసం కార్యక్రమాలకు సంబంధించిన



పోస్టర్‌ను ఆవిష్కరించారు. “మన అంగన్‌వాడీ -- మనందరి బాధ్యత” అనే నినాదంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా వైవిధ్యమైన పోషకాహారం, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాజాగా వండి అందించే వేడి భోజనం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషణ స్థాయిని మెరుగుపరిచే కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అదేవిధంగా పిల్లల సమగ్ర అభివృద్ధికి పోషకాహారంతో పాటు ప్రాథమిక ప్రేరణాత్మక కార్యకలాపాలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజనపై అవగాహన, పోషణ మేళాలు, మెనూ బోర్డుల ప్రదర్శన, పోషణ సమావేశాలు, అంగన్‌వాడీ స్థాయి పర్యవేక్షణ కమిటీల సమావేశాలు, గృహ సందర్శనల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోషణ కార్యక్రమాల్లో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరుగనున్న జాతీయ జనగణలో ఓబీసీ కులగణను చేపట్టాలి

-దీక్ష కార్యక్రమానికి ముందస్తుగా పట్టణ బీసీ జేఏసీ నాయకులను ఉదయం ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలింపు

-అక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు...........బీసీ జేఏసీ పట్టణ కన్వినర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 11: (తెలంగాణ పత్రిక):-




రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ లోని చలో ఇందిరాపార్క్ వద్ద దీక్షా జాతీ జనగణలో ఓబీసీ కులగనను చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు మిర్యాలగూడ బీసీ జేఏసీ పట్టణ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మిర్యాలగూడ బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ప్రశ్నించడమే సవాలుగా మారిందని దీనికి తెలంగాణా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీ జనగణలో కులగననకు సంబంధించిన కేంద్రం ప్రభుత్వం ఇటీవల ఆగస్టు 14వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ గెజిట్ లో 10వ కాలంలో మీరు ఎస్సి నా మీరు ఎస్టీ నా ఇతరులు అని చేర్చి ఓబీసీలకు సంబంధించిన కాలం ప్రశ్న లేకపోవడం ఓబీసీలను లెక్కించకపోవడం బీజేపీ కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అన్యాయం చాలా దుర్మార్గం అని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరహాలోనే జనగణలో ఓబీసీ కాలం చేర్చి ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలన్నారు. బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే కులగనన్న చేస్తామని హామీ ఇచ్చి విరాకులగా అన్న జరుగుతున్న ఈ సమయంలో స్పష్టంగా శాస్త్రీయంగా ఎదుటి నోటిఫికేషన్ జారీ చేసి అందులో 40 ప్రశ్నలు మీరు ఓబిసికి చెందిన వారిని మాత్రం అడగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారని అన్నారు. ఒక బీసీ ప్రధానిగా ఉన్నా బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా బీసీ జాబితా ప్రకటించి కులాలకు ఒక కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రానున్న ఎన్నికల్లో బీసీ సమాజం ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాజం సమాధానం చెబుతామన్నారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం సవాలుగా మారిందని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సోదరులందరు ఐక్యమత్యమై మన హక్కులను మన రాజ్యాధికారం సాధించుకొని దక్కించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో!!అరెస్ట్ అయినా వారిలో ::బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బంటు కవిత ఎస్సీ మహిళా జిల్లా కార్యదర్శి చిత్రం ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా లో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

-నిల్వ కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఖరీఫ్ 2026--27 సీజన్‌లో కామారెడ్డి జిల్లాలోధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించే ందుకు అవసరమైన ఏర్పాట్లు, సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం కలెక్టర్ సీఎస్, డీసీఎస్ఓ, డీఎం సీఎస్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, ఇతర



నిల్వ ప్రదేశాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారులు, సంబంధిత తహసీల్దార్లు, డీటీ సీఎస్‌లు సంయుక్తంగా పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన నిల్వ కేంద్రాల వివరాలను సమగ్రంగా నివేదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సౌకర్యవంతంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం నిల్వకు అవసరమైన ప్రదేశాల గుర్తింపు, రవాణా తదితర అంశాలపై ముందుగానే సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## మానకొండూర్ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

– టీడీపీ డిమాండ్

ఇల్లంతకుంట సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఇల్లంతకుంట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఏం అభివృద్ధి



చేశారో శ్వేత పత్రం ద్వారా వెల్లడించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, గత టీడీపీ ప్రభుత్వంలో వేసిన రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయడం లేదని ఆరోపించారు. విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.అన్నపూర్ణ ప్రాజెక్టు నుండి అనంతారం చెరువుకు నీళ్లు నింపాలని, మిడ్ మానేరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీరు విడుదల చేస్తే గాలిపెల్లి, తాళ్లపెల్లి, నరసక్కపేట గ్రామాల నీటి సమస్య తీరుతుందని, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నది నరేందర్ రెడ్డి, కేతిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్, మండల కన్వీనర్ ఎల్లోజు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల కరెంటు అందించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 11:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో లోని విద్యుత్ ఏఈ కార్యాలయానికి రైతులకు 24 గంటల కరెంటు సక్రమంగా అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రం అతికించారు. మరియు రైతుల కేబుల్ వైర్ల దొంగతనాలపై నిఘ పెంచాల్సిందిగా వేములపల్లి మండల ఎస్సై వెంకటేశ్వర్లు కి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెదమం భరత్ మాట్లాడుతూ పంట పొలాలకు ఇరిగేషన్ లిఫ్ట్ లకు కరెంట్ కోతలతో చేతికి అందిన పంట ఎండిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యుత్ కార్యాలయంలో మధ్యాహ్నం 12గంటలకు ఏ అధికారి కూడా అందుబాటులో ఉండడం లేరు అని



అందువల్ల విద్యుత్ కార్యాలయానికి వినతి పత్రం అతికించామని రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాలు చేస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినప్పటికీ రైతులకు కనీసం పూర్తిస్థాయిలో 10గంటలకు కూడా అందడం లేదని విద్యుత్ కోతలతో రైతులు గోస పడుతున్నారని ప్రభుత్వ హామీ ప్రకారం 24గంటల విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉద్యమాలకు సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా సామామూర్తి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి సత్యనారాయణ, పెదమాం వెంకన్న, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లెద్దు లవయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల జాన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, పగిడిపల్లి సోమయ్య, మండల యువ నాయకులు ఇరుగు దిండ్ల నరేష్, పేరం విలేకర్ ఆలకుంట్ల మధు, భూత అధ్యక్షులు కేతనపల్లి భూపాల్ రెడ్డి, కోట్ల శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేష్, శేఖర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఫేజ్-2 అర్హుల మంజూరు ప్రతిపాదనలు బుధవారం లోపు సమర్పించాలి

-అర్హుల ఎంపిక పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫేజ్-2 కింద అర్హులైన లబ్ధిదారుల మంజూరు ప్రతిపాదనలను బుధవారం లోపు సమర్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో తాడ్వాయి, జుక్కల్, బిచ్కుంద, బాన్సువాడ, పిట్లం, పెద్ద కొడప్గల్, , నిజాంసాగర్ డోంగ్లి మండలాలతో పాటు బిచ్కుంద, బాన్సువాడ మున్సిపాలిటీలకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల ఫేజ్-2 కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, అర్హతలను నిర్ధారించిన అనంతరం మాత్రమే మంజూరు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. నిర్దేశించిన బుధవారం గడువులోపు లబ్ధిదారుల మంజూరు ప్రతిపాదనలు సమర్పించడంలో ఎలాంటి జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. గడువులోపు ప్రతిపాదనలు సమర్పించని సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# పసుపు నీళ్లతో శుభ్రం చేయడం కాదు

-రాజకీయ శుద్ధీకరణ అవసరం

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వరరావు

కామారెడ్డి ,సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాజకీయ పార్టీలు కుటిలమైన కపట ప్రేమ ఆలోచనలతోనే నేటికి ప్రభుత్వ పాలనను కొనసాగిస్తున్నారనే దానికి మొన్న ఎర్రవల్లి,ఇటీవల ఉత్తరాఖండ్ రామ్ లీల మైదానంలో జరిగిన శుద్ధికరణ సంఘటనలే నిదర్శనం అని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వరరావు అన్నారు.ఎటువైపు దారి తీస్తున్నాయి రాజకీయ పార్టీల పరిస్థితులు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వ్రాసి అందరికి ఓటు హక్కును, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లను పొందుపరచడం,అన్ని రంగాల్లో సమానత్వం కోసం పరితపించినప్పటికి ఇంత భయంకరమైన కపట రాజకీయాలతో దళిత బహుజన వర్గాలకు చెందిన ఓటును, పార్టీల్లో అవసరానికి రిజర్వేషన్లకు అవకాశ పూరితంగా వాడుకుంటు,మహనీయులను అవమానిస్తు, అక్షరాల బయటపడిన నిజమైన వాస్తవ అగ్రవర్ణ విష రాజకీయలను ఖండిస్తున్నాం రాజకీయ పార్టీ 2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఏర్పడిన నేటి టిఆర్ఎస్ రాజకీయ ఉద్యమ పార్టీ గ్రామీణ మారుమూల ప్రాంత పల్లెల్లో దళిత బహుజన వర్గాలను కూడగట్టుకొని ఉద్యమంలో ముందు వరుసలో నిలబెట్టి మమేకం చేసుకొని వారి త్యాగాల పునాదుల మీద రాష్ట్రాన్ని సాధించి మాయమాటలు చెప్పి రాజ్యమేలి ఉన్నతులై చివరకు దళితలు అంటరానివరని, నడిచిన నేలను శుద్దికరణ పేరుతో పసుపు నీళ్లు చల్లి శుభ్రపరుచుకున్న తీరు యావత్ దళిత జాతీని అవమానించిన సంఘటన కలిసీవేసింది, పూర్వపు రోజుల్లోని వివక్షను పునరావృతంగా మళ్ళీ కళ్లముందు చూపించి ఖబడ్దార్ దళితుల్లారా అని హెచ్చరిస్తున్నట్లుగా భావిస్తూ,జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ దళిత సమాజానికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ క్షేమాపన చెప్పాలి, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలల్లోని దళిత నాయకులరాపార్టీలల్లోని దళిత బహుజన నాయకులరా ఆలోచన చేయండి, రాజకీయ పార్టీల్లో దళిత బహుజన వర్గాలమైన మనం కమిట్ మెంట్ తో మాటకు కట్టుబడి,నమ్మిన పార్టీకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జెండాలు మోస్తూ పార్టీ నిర్మాణ పనుల్లో శ్రమించడం మనవంతు, కానీ ఈ టిఆర్ఎస్, బిజెపి ప్రాంతీయ, మతతత్వ పార్టీలు మాత్రం దళిత బహుజన వర్గాల పట్ల చూపిస్తున్న కపట ప్రేమ అవకాశ వాదమేనని,రక్షణ ఏమాత్రం లేదని దాచిన దాగని నిజం, రాంలీల మైదానం,ఎర్రవెల్లి సాక్షిగా బట్టబయలు అయ్యింది,కనుక ఆ పార్టీలల్లో ఉన్న దళిత బహుజన నాయకులు జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆ పార్టీలను బహిష్కరిస్తూ బేషరతుగా బయటకు వచ్చి దళిత బహుజన వర్గాలను రాజకీయంగా సంఘటిత పర్చాల్సిన అవసరం ఆసన్నమైంది,ప్రతి మండల కేంద్రాలల్లో రాజకీయ దళిత బహుజన రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసుకొని శుద్దికరణ చేసి అవమానించిన రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పడానికి,ఆ పార్టీల నాయకుల బుద్దిని శుద్దికరణ చేయడానికి,దళిత బహుజన ప్రజాస్వామ్య ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరుచున్నాను.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం - జిల్లా వైద్యాధికారి







-ఆసుపత్రుల్లో సమయపాలన తప్పనిసరి : డాక్టర్ తుకారామ్ రాథోడ్

పాల్వంచ, సెప్టెంబరు 11: తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని వైద్యాధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఆసుపత్రుల పనితీరు, తల్లీబిడ్డల ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందేలా సగం రోజు ఆసుపత్రులను నిర్వహించాలని, ఇందుకోసం సిబ్బందికి విధులు కేటాయించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువయ్యేలా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలను సంబంధిత గ్రామాలు, గిరిజన గూడేలు, ఆవాసాల్లో క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

**అసంక్రమిత వ్యాధుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి**

అసంక్రమిత వ్యాధుల విభాగాధికారి డాక్టర్ దినేష్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పరీక్షలను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం ఉన్న రోగులను గుర్తించి, వారికి ప్రతి నెలా క్రమం తప్పకుండా తదుపరి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. గుర్తించిన రోగులకు అవసరమైన చికిత్స, మందులు మరియు తదుపరి వైద్య సేవలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

తల్లీబిడ్డల ఆరోగ్య విభాగాధికారి డాక్టర్ రాకేష్ సమీక్ష నిర్వహించారు. ప్రతి గర్భిణీకి నమోదు, నిర్ణీత సమయంలో ఆరోగ్య పరీక్షలు, క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రసవానికి ముందుగానే ప్రతి గర్భిణీకి ప్రసవ ప్రణాళిక సిద్ధం చేయాలని, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్న గర్భిణీలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని తెలిపారు. అంచనా ప్రసవ తేదీకి కనీసం మూడు రోజుల ముందుగానే అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసి, అవసరమైన గర్భిణీలను ముందస్తుగా ప్రసవ నిరీక్షణ గదులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గర్భిణీలకు రక్తహీనత, హెచ్ ఐవి మరియు కాలేయ వాపు సంబంధిత పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించి, ఫలితాలను నమోదు చేయాలని ఆదేశించారు.

**గట్టుమళ్ల ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ**

సమీక్ష సమావేశానికి ముందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలంలోని రెగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గట్టుమళ్ల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి సేవలు, సిబ్బంది పనితీరు మరియు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అత్యవసర మందులు ఎల్లప్పుడూ తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మలేరియా వ్యాధి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత పర్యవేక్షకులు మరియు వైద్యాధికారికి సమాచారం అందించి, తదుపరి పర్యవేక్షణ, చికిత్స చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న గడువు ముగిసిన మందులను గుర్తించి, నిబంధనల ప్రకారం వెంటనే తొలగించాలని ఆదేశించారు.

**సేవికలతో ప్రత్యేక సమీక్ష**

అనంతరం పాల్వంచలోని ఉప జిల్లా వైద్యాధికారి సమావేశ మందిరంలో సేవికలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అధిక ప్రమాదం ఉన్న గర్భిణీల కేసులు, వాటి పర్యవేక్షణ, ప్రసవ ప్రణాళిక తదితర అంశాలను సమీక్షించారు. అధిక ప్రమాద గర్భిణీలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు పంపాలని సూచించారు. అవసరమైన గర్భిణీలను ప్రసవానికి ముందుగానే ప్రసవ నిరీక్షణ గృహాలకు తరలించి, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరిం చాలని ఆదేశించారు.

**సమతుల్య ఆహారంతో తల్లీబిడ్డల ఆరోగ్యం**

ఈ సందర్భంగా సమతుల్య మరియు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించడంతో పాటు తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో తల్లీబిడ్డల ఆరోగ్య విభాగాధికారి డాక్టర్ రాకేష్, వైద్య విద్యా విభాగాధికారి డాక్టర్ బి. రాందాస్, అసంక్రమిత వ్యాధుల విభాగాధికారి డాక్టర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్

- బూత్ లలో అందుబాటులో బీఎల్ఓలు




ఇల్లంతకుంట, సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

ఓటు నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పిస్తూ శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు అన్ని పోలింగ్ బూత్ లలో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో ఆర్. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ రెండు రోజుల పాటు ప్రతి పోలింగ్ బూత్ లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటు కోసం ఫారం-6 తో పాటు వయస్సు ధృవీకరణ పత్రం జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదే విధంగా మరణించిన వారి ఓట్ల తొలగింపునకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక ప్రచార దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిల్లాలో వ్యవసాయ పంటల గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్



కామారెడ్డి, సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమై ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యాజిల్లాలో సాగవుతున్న వివిధ పంటల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మన జిల్లాలో అమలవుతున్న డిజిటల్ క్రాఫ్ సర్వే గురించి మండలాల వారీగా సమీక్ష నిర్వహించి ఈ డిజిటల్ క్రాప్ అనేది సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు అదేవిధంగా ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రకారం వివిధ రైతులకు వెళుతున్న సెల్ఫోన్ మెసేజీలు చూసుకుని ఏదైనా పంట నమోదు లో గనుక మార్పులు చేర్పులు ఉంటే 72 గంటల్లోపు వారు సంబంధిత ఏఈఓ ని కలిసి దానిని సరి చేసుకోవాల్సిందిగా ఆదేశించారు అలాగే జిల్లాలో ఆయిల్ సాగు మీద కూడా సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గారు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జిల్లా డివిజన్ స్థాయి అధికారులు మరియు డిసిఎస్ ఏవో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ఇటీవల మరణించిన మడ్డి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,గ్రామ అధ్యక్షులు గాధం శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్, సాధరెడ్డి,అశోక్, శ్రీనివాస్, అజయ్,వినయ్,సదానందం, లింగయ్య, సమయ్య, ఈశ్వరయ్య, సదానందం, రాజు, సంపత్, రాజ్ కుమార, రాములు, బుచ్చయ్య, చెందర్ రావు,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దళితులపట్ల ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలి

-పిసిసి స్పోక్స్ పర్సన్ మీడియా ఇన్చార్జ్ కమలాకర్ ద్వాజం

జగిత్యాల, సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):




జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చెసి జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్యతో పిసిసి స్పోక్స్ పర్సన్ జగిత్యాల మీడియా ఇన్చార్జ్ కమలాకర్ కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో మాట్లాడుతు కెసిఆర్ దళితులపట్ల ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ ను అగౌరపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం దళితుల పట్ల బీఆర్ఎస్ వారికి ఉన్న చిన్న చూపు అని తెలుస్తుందని దాన్ని సహించని దళిత సమాజం కెసిఆర్ ఫామ్ హౌస్ ను చావు దప్పుతో ముట్టడించే ప్రయత్నం చేస్తే వారు వెల్లిన ఆ..ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితులను అవమానించడమేనని ఇలాంటి సిగ్గు మాలిన పనులు చేస్తున్న కేసీఆర్ కేటీఆర్ బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పిసిసి సభ్యులు గిరి నాగభూషణం కొత్తమోహన్ పిసీసీ సెక్రెటరీ బండ శంకర్ పిసిసి సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముఖేష్ కన్నా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ బలుస సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులలో జాతీయ లోక్ అదాలత్



కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో శుక్రవారం (సెప్టెంబర్ 12, 2026) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత తెలిపారు. జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ (NI Act) కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు (MACT), కుటుంబ వివాదాలు తదితర రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన, సులభంగా, ఖర్చు లేకుండా లేదా స్వల్ప వ్యయంతో పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం ఉందని, ఇరుపక్షాల సమ్మతితో కేసులు పరిష్కరించబడటం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు సంతృప్తికరమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కావున కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ జి. ప్రేమలత కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా పండ్ల మొక్కలను నాటిన సర్పంచ్ సతీష్



ఓదెల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక
తన పుట్టినరోజు సందర్భంగా 5 పండ్ల మొక్కను నాటిన ఓదెల సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అదేవిధంగా వన సంరక్షణ తోటే ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటదని అన్నారు ప్రతి ఒక్కరు పుట్టినరోజు ఆడంబరాలకు పోకుండా గ్రామంలో చెట్లను నాటే కార్యక్రమం చేయాలని తప్పకుండా అందరూ చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్. తోపాటు వార్డు సభ్యులు మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మట్టి గణపతుల పంపిణీ

-పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల వినియోగం అవసరం: డిడబ్ల్యూఓ డాక్టర్ ఆడెపు భాస్కర్



జగిత్యాల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి
బాలాంబిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జడల ప్రభాకర్, శాలిని సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ డాక్టర్ ఆడెపు భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడెపు భాస్కర్ మాట్లాడుతూ మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని, మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు బాలాంబిక ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలాంబిక ఫౌండేషన్ సభ్యులు, నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 4016 రూపాయలు జీవన భృతి వెంటనే అమలు చేయాలి

-చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షులు బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ( సిఐటియు) డిమాండ్

కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లాపాల్వంచ మండలంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు శుక్రవారంధర్నా చేసి బీడీ అండ్ ఫిగర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. అంతకుముందు కార్యాలయం ముందు కార్మికులతో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో బీడీ కార్మికులకు 4016 రూపాయలు అమలు చేయాలి కొత్త పింఛన్లు వెంటనే అమలు చేయాలి బీడీ కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్ 7500 రూపాయలు అమలు చేయాలి తదితర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో బీడీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం చేసే




ఆందోళనల పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి సూచించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోల్ల సత్యం కందారపు రాజనర్సు సిఐటియుజిల్లా నాయకులు రాణి జ్యోతి మమత వినోద లావణ్య సునీత రేఖ సౌజన్య లక్ష్మి కళావతి వనిత లక్ష్మీ నరసవ్వ అంజవ్వ కవిత శోభ రేణుక వనిత రచన అనిత మానస దుర్గవ్వ స్వరూపజ్యోతి మానస సౌందర్య స్వాతి లలిత లత ఎల్లవా లావణ్య నరసవ్వ మౌనిక స్వప్న తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక

పాపన్నపేట, సెప్టెంబర్ 11:(తెలంగాణ పత్రిక)
పాపన్నపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను కొత్తపల్లిలోని అనంతపద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ సతీష్ కుమార్ ,ఎంపీడీవో విష్ణు వర్ధన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని , ఎంత ఎత్తుకు ఎదిగినా



గురువులను మర్చిపోవద్దని ,సమాజానికి గురువులే దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల స్థాయి లో ముప్పై రెండు మంది ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఏడుగురిని సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ,శ్రీనివాస్ రావు , భూజాత , శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులు పంతుల రాజు , బాలరాజు , ఎల్లం ,దుర్గా ప్రసాద్ , భూషణం ,సురేష్ ,రమేష్ , బాల మల్లేష్ , రాజశేఖర్ , రఫీ ఉపాధ్యాయులు వెంకట్రాం రెడ్డి నాగ భూషణం ,సాయి సిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

-గండిపేట మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక.
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గండిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని మంచిరేవుల ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ , గండిపేట మండల



నాయకులతో కలిసి ఉత్తమ ఉపాధ్యా యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డులు సాధించిన ఉపాధ్యాయులను సన్మానించడం తమకు ఎంతో గౌరవంగా భావిస్తున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావ ంతో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యా యుడికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండ ల నాయకులు, విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సత్వర పరిష్కారం చూపాలి







-అక్రమ ఇసుక, పశు రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి.
-పెట్రోలింగ్, బ్లూ కోట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి
-అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11
వార్షిక తనిఖీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం నాడు సందర్శి ంచారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. వివిధ వర్టికల్స్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రేవ్, ప్రాపర్టీ, దొంగతనం కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిందితులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అదేవిధంగా అక్రమ పశు రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. కేసుల దర్యాప్తులో భాగంగా గత నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోట్స్ వాహనాల్లో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచిం చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే స్పందించాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించిన అనంతరం పోలీసింగ్ వెబ్ అప్లికేషన్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరా లను సక్రమంగా నమోదు చేయడంతో పాటు సీఐఆర్ పోర్టల్, ఈ సాక్ష, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవం తంగా వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా నేరాల దర్యాప్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీలక్ష్మి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ విజయసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్
-వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీ సమీక్ష

వేములవాడ, సెప్టెంబర్ -11, తెలంగాణ పత్రిక.

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు.వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మురికి నీటి కాలువ, విద్యుత్ టవర్ల నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఒక్కో పనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో అడిగి తెలుసుకున్నారు.ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధునాతన గోశాల పురోగతిపై వివరాలు సేకరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్యను పెంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని సూచించారు.వీటీఏడీఏ ఆద్వర్యంలో చేపట్టిన పనులను ఆయా శాఖల అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా నాయక్, డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ జయంత్, రాజన్న ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





# జామే మసీదు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

-మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన జామే మసీదు కమిటీ సభ్యులు

వేములవాడ, సెప్టెంబర్,11, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో శిథిలావస్థకు చేరుకున్న జామే మసీదు నూతన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ జామే మసీదు కమిటీ సభ్యులు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను కలిశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం శాసనసభలోని మైనార్టీ శాఖ కార్యాలయంలో మంత్రి అజారుద్దీన్‌ను కలిసి మసీదు ప్రస్తుత పరిస్థితిని వివరించారు. మసీదు భవనం శిథిలావస్థలో ఉండటంతో ముస్లిం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి, నూతన మసీదు నిర్మాణానికి తప్పనిసరిగా నిధులు మంజూరు చేయాలని మరోసారి కోరారు.మసీదు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కమిటీ సభ్యులు కూడా మంత్రిని కోరారు.దీనిపై మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రజాక్, జామే మసీదు కమిటీ అధ్యక్షులు మహమ్మద్ నవాబ్ ఖాన్, క్యాషియర్ సయ్యద్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోహెల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలం నుంచి బీజెపిలోకి భారీగా చేరికలు



-కాంగ్రెస్ కు చెందిన పలువురు కార్యకర్తలు బీజెపిలో చేరిక

పాపన్నపేట, సెప్టెంబర్ 11:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం బీజెపిలో చేరారు. హైదరాబాద్ లోని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, బీజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీజెపి కండువా కప్పుకున్నారు. పాపన్నపేట మండలంలోని సీతానగర్ గ్రామ కాంగ్రెస్ వార్డు మెంబర్ తో పాటు నార్సింగి, అర్కెల, నాగ్సన్ ల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీజెపిలో చేరినట్లు నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారికి నాయకులు బీజెపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజెపి నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలు, బీజెపి నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అన్నారు. పాపన్నపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీకి వస్తున్న స్పందన ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. బీజెపిలో చేరిన కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు పార్టీ విధానాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బీ కొండ రాములు, నాయకులు ఆకుల సుధాకర్, తలారి దుర్గయ్య, బీజేవైఎం నాయకులు, నార్సింగి ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రన్న, బీజేవైఎం జిల్లా నాయకుడు సతీష్ కుమార్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముమ్మని సిద్ధిరాములు, పాపన్నపేట పట్టణ అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య, జిల్లా మైనార్టీ మోర్చా కమిటీ ప్రధాన కార్యదర్శి బుల్లెట్, మండల మాజీ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్, సాయిబాబా, రాజు, రామచందర్, నాగరాజు, గోపాల్, మల్లేశం, సాయిలు, దుర్గయ్య, కుమార్, శంకర్ గౌడ్, చక్రపాణి, ఏసు, పోచయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తల చేరిక కార్యక్రమానికి దాదాపు 70 మంది బీజెపి కార్యకర్తలు హైదరాబాద్ కు తరలి వెళ్లారు.



# కాడాస్టల్ రీ-సర్వే నిర్దేశిత గడువులోగా అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

-10 గ్రామాలలో 13,000 ఎకరాలలో
-రీ సర్వే ప్రక్రియ పూర్తి
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11

జిల్లాలో జరుగుతున్న కాడాస్ట్రల్ రీ-సర్వే పనులను నిర్దేశిత కాలవ్యవధిలో అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం , కలెక్టరేట్ కార్యాలయంలో కాడాస్ట్రల్ రీ-సర్వే నిర్వహణ పురోగతిని అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ తూప్రాన్ బావయ్య సంబంధిత తాసిల్దారులు, సర్వేర్లతో మెదక్ జిల్లాలో రీ సర్వే పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 10 గ్రామాలలో 13,000 ఎకరాల రీ సర్వే ప్రక్రియ పూర్తయి ందన్నారు. ఈ సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే సర్వే బృందాల రోజువారీ పనితీరు, ప్రతి బృందం పురోగతి, రోజుకు పూర్తి చేస్తున్న విస్తీర్ణం, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కాడాస్ట్రల్ రీ-సర్వే కార్యక్రమం భూ రికార్డులను శాస్త్రీయంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జామే మసీదు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

-మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన జామే మసీదు కమిటీ సభ్యులు



వేములవాడ, సెప్టెంబర్,11, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో శిథిలావస్థకు చేరుకున్న జామే మసీదు నూతన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ జామే మసీదు కమిటీ సభ్యులు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను కలిశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం శాసనసభలోని మైనార్టీ శాఖ కార్యాలయంలో మంత్రి అజారుద్దీన్‌ను కలిసి మసీదు ప్రస్తుత పరిస్థితిని వివరించారు. మసీదు భవనం శిథిలావస్థలో ఉండటంతో ముస్లిం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి, నూతన మసీదు నిర్మాణానికి తప్పనిసరిగా నిధులు మంజూరు చేయాలని మరోసారి కోరారు.మసీదు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కమిటీ సభ్యులు కూడా మంత్రిని కోరారు.దీనిపై మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రజాక్, జామే మసీదు కమిటీ అధ్యక్షులు మహమ్మద్ నవాబ్ ఖాన్, క్యాషియర్ సయ్యద్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోహెల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సి ఈ ఐ ఆర్ తో ఆరు మొబైల్ ఫోన్లు రికవరీ

-బాధితులకు అప్పగించిన ఆత్మకూరుపోలీసులు
-కానిస్టేబుల్ క్రాంతికుమార్‌ను అభినందించిన సిఐ. బాబులాల్



ఆత్మకూరు, సెప్టెంబర్ 11: (తెలంగాణ పత్రిక):



పోగొట్టుకున్న ఆరు మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన ఆత్మకూరు పోలీసులు వాటిని బాధితులకు తిరిగి అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ బాబులాల్ ఆధ్వ ర్యంలో రఘుపతి, జగదీష్, రాజు, మొగిలి, నిరూప, మహేందర్‌లకు వారి మొబైల్ ఫోన్లను అందజేశారు. మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగించడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ క్రాంతికుమార్‌ను ఇన్‌స్పెక్టర్ బాబులాల్ అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐలు లక్ష్మీనారాయణ, వెంకట్రామ్ నాయక్, కానిస్టేబుల్ క్రాంతికుమార్ పాల్గొన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించి, సీఈఐ ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సిఐ బాబూలాల్ ప్రజలకు సూచించారు.

## SGF మండల స్థాయి బాలుర క్రీడా సెలక్షన్లు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

శంకరపట్నం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం SGF మండల స్థాయి బాలుర క్రీడా సెలక్షన్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ జడ్పీహెచ్ఎస్ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరై వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, హెడ్‌మాస్టర్ సుభాష్, పీఈటీ రాజ్‌కుమార్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం నెలకొల్పిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై షార్ట్ ఫిలిం చిత్రీకరణ



పాపన్నపేట, సెప్టెంబర్ 11:(తెలంగాణ పత్రిక)



దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొల్పిన ప్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ,అందుకోసం ,నెలకొల్పిన సౌకర్యాలను అందరికి అవగాహన కల్పించేందుకు అంజా గౌడ్ రచనా దర్శకత్వంలో షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ ను కుర్తివాడ ప్రాథమిక పాఠశాల లో జరిపారు.దీనికి కెమెరా మెన్ ప్రదీప్ ,ఎడిటర్ గా నరేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు ,ఉపాధ్యాయులు జనార్ధన్ , మల్లేష్ ,శ్రీనివాస్ ,బాలరాజు, రాగిణీ పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులకు ముస్తాబవుతున్న భీమేశ్వర స్వామి ఆలయం

వేములవాడ, సెప్టెంబర్, 11, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉత్స వాల నేపథ్యంలో భీమన్న ఆల య ప్రాంగణం విద్యుత్ దీపాలు, ప్రత్యేక తోరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన క్యూలై న్లు, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతుల పనులను అధికారులు వేగవంతం చేస్తున్నారు. స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించే విశేష పూజలకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆలయ పీఆర్వో పెరిక శ్రీనివాస్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

# మట్టి గణపతిని పూజిదాం... పర్యావరణాన్ని కాపాడుదాం: జిల్లా ఎస్పీ







రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 11, తెలంగాణ పత్రిక.

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతులను పూజించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.ఈసందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ మట్టి గణపతులను పంపిణీ చేసి ,పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సహకరించాలని, మండపాల నిర్వాహకులు తప్పకుండా పోలీస్ వారు సూచించిన గణేష్ పోర్టల్ లో మండపాల వివరాలు తప్పకుండా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారులి.

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ, అక్రమ వసూళ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

-అవసరం లేకున్నా ఇష్టం వచ్చినట్లు టెస్టుల చేయించి కమిషన్లు దాటుకుంటున్నారు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు.
-వైద్యాం అనేది సేవా రంగం వ్యాపారంగా కాదు.
-కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారం లోకి వచ్చిన వెంటనే ఎంత పెద్ద రోగం వచ్చిన ఉచిత వైద్య పథకాన్ని అమలు చేస్తాం.
-గుంజపడుగు హరిప్రసాద్
-జిల్లా బాధ్యుడు తెలంగాణ రక్షణ సేన కరీంనగర్



కరీంనగర్ సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పేరుతో అధికంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు పేషెంట్ కు అనవసరమైన పరీక్షలు, ఇష్టం వచ్చినట్లు మందులు ఇస్తున్నారు వాటి ద్వారా రోగులకు ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు అ యొక్క కుటుంబానికి అదనపు భారం కూడ అవుతుంది. ప్రైవేట్ హాస్పిటల్స్ లో విజిటింగ్ డాక్టర్స్ పేరుతో ఇష్టం వచ్చినట్లు ఛార్జీలు వెయ్యడం ద్వారా సామాన్య ప్రజలు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. కరీంనగర్ జిల్లాలో పెద్దఎత్తున హాస్పిటల్ దందా నడుస్తుంది పేద, మధ్యతరగతి కుటుంబాలలో ఎవరికైనా అనారోగ్యం వస్తే వైద్యం చేయించు కోవడం కష్టంగా మారిందని, ఆసుపత్రి బిల్లులు వాళ్ళు వేసే బిల్లును చూస్తేనే గుండెపోటు వస్తుందని ఇంట్లో ఒక్కరూ ప్రైవేటు హాస్పిటల్ చేరితే కుటుంబం మొత్తం రొడ్డు మీద పడటమే అవుతుంది వాళ్ళు వేసే బిల్లులు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కానీ ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేదు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అని ప్రభుత్వ హాస్పిటల్ ను మెరుగైన వైద్య సేవలను, హాస్పిటల్ లో సరైన మందులు డాక్టర్ ను, సిబ్బందిని, పెట్టి ప్రభుత్వ హాస్పిటల్ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేది కానీ ప్రభుత్వం ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తుంది వారు అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడం మానవతా బాధ్యత అలాంటిది ప్రజల అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని అధికంగా ఫీజులు వసూళ్లు చేస్తూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారు. వైద్యం పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు సాగిస్తున్న ఆర్థిక దోపిడీ పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టాలి. సమాజంలో ఆరోగ్య రక్షణ అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, కార్పొరేట్ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు దీనిని ఒక లాభదాయక వ్యాపారంగా మార్చేస్తున్నారు. హాస్పిటల్ అడుగు పెట్టినప్పటి నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ప్రతి దశలోనూ రోగుల కుటుంబాలను నిలువునా దోచుకుంటున్నారు. రోగ నిర్ధారణకు అవసరం లేకపోయినా కేవలం కమిషన్ల కోసం రకరకాల ల్యాబ్ పరీక్షలు, స్కాన్‌లు చేయిస్తున్నారని వారు అన్నారు. బయట తక్కువ ధరకు దొరికే మందులను సైతం, ఆసుపత్రి లోపల ఉన్న ఫార్మసీల నుంచే కొనాలని నిబంధనలు పెట్టి ఎక్కువ ధరలకు అమ్ము తున్నారు. దుర దృష్టవశాత్తూ రోగి మరణించినా, బిల్లులన్నీ చెల్లించే వరకు మృతదేహాన్ని అప్పగించకుండా పేద మధ్యతరగతి కుటుంబాలను అమానవీయంగా ప్రవర్తిస్తున్నారు ఈ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు, గదుల అద్దెలు మరియు పరీక్షల ధరల పట్టికను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలి. ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లింగ్ విధానాన్ని కూడ పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ప్రభుత్వం తక్షణమే నియమించాలి. నిబంధనలు ఉల్లంఘించి, ప్రజలను పీడించే ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ఎంత పెద్ద రోగం వచ్చిన ఆసుపత్రిలో ఒక్క రూపాయి చెల్లింపు లేకుండా ఉచిత వైద్యం పథకం అమలు చేసి తీరుతాం. ఆరోగ్యం అనేది వ్యాపార వస్తువు కాదు, అది మానవతా దృక్పథంతో కూడిన సేవ. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆరోగ్య శాఖ స్పందించి ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టి సామాన్యుడికి న్యాయం చేయాలని లేనిఎడల తెలంగాణ రక్షణ సేన ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని జిల్లా పార్టీ బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# నవంబర్‌లో అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలు

-దమ్మపేటలో జెండాలు ఎగురవేసి మహాసభల ప్రచారం ప్రారంభం
-అమరజీవి సారంపల్లి మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం
-రైతు ఉద్యమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి





దమ్మపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

దమ్మపేట: అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం దమ్మపేట మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం దమ్మపేటలోని సుందరయ్య భవనం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో 36 జెండాలను ఎగురవేసి మహాసభల ప్రచారాన్ని ప్రారంభించారు. నవంబర్ 15 నుంచి 19వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సుందరయ్య భవనంలో అమరజీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి సీనియర్ రైతు నాయకులు యంద్రాతి అప్పారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి విజ్ఞాన గని, గొప్ప మేధావి, నిబద్ధత కలిగిన రైతు నాయకుడని కొనియాడారు. 1937లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించిన ఆయన గ్రామ పటేల్‌గా, సర్పంచ్‌గా, సహకార సంఘం చైర్మన్‌గా సుమారు 40 సంవత్సరాల పాటు ప్రజలకు, రైతులకు సేవలందించారని తెలిపారు. సాధారణ జీవితం గడుపుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన మల్లారెడ్డి, కమ్యూనిస్టు పార్టీ చీలిక అనంతరం సీపీఎం వైపు నిలబడి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. రైతు సంఘంలో గ్రామస్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు ఎదిగి అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. నీటిపారుదల, భూములు, విత్తనాలు, వ్యవసాయ రంగాలపై అపారమైన అనుభవం, విజ్ఞానం కలిగిన మల్లారెడ్డి మరణం రైతు సంఘానికి, సీపీఎం పార్టీకి తీరని లోటని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మోరంపూడి రామ్మోహన్‌రావు, మండల కార్యదర్శి మోరంపూడి కేశవరావు, యంద్రాతి సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొలికిపోగు శ్రీనివాసరావు, రైతులు సీహెచ్ బ్రహ్మయ్య, మోటేపల్లి ధర్మయ్య, పెనుబల్లి సూర్యం, నారపోగు అనిల్‌కుమార్, చీకటి వెంకటలక్ష్మీనారాయణ, బసవా శ్రీనివాసరావు, కూరం గోపిరాజు, కూరం సూర్యనారాయణ, కారం వెంకటేశ్వరరావు, ఎస్కే జాన్‌పాషా, తంగెళ్లమూడి రమేష్, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

పాలకుర్తి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి.ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాం తపూ జలు విశేషాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వా ర్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, విశ్వక్ సేన్ చౌదరి దంపతులు, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం,నాగరాజు, సునీ ల్, సంతోష్,శ్యాం, ఆలయ సిబ్బంది సరోజన, రాము లు, రమేష్,భక్తులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలి

-మెనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం

-మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య హెచ్చరిక

జగిత్యాల, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):



2023 ఎన్నికల మేనిఫెస్టోలో మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లుగా మరిచి పోయిందని తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో జిల్లా స్థాయి మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో దేవయ్య నారాయణలతో కలిసి మాజీ సర్పంచులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క వెంటనే మా డిమాండ్లపై స్పందించాలని దేవయ్య విజ్ఞప్తి చేశారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని 5 ఏళ్ల పాటు 24 గంటలు ప్రజాసేవలో అంకితమై అప్పుల పాలైన మాజీ సర్పంచులను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ మాట్లాడుతు మాజీ సర్పంచులందరికీ నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలనీ కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు ద్వారా కార్పొరేట్ వైద్యం అందించాలన్నారు. ఉచిత బస్ పాస్ సౌకర్యం అర్హులకు ఇళ్ల మంజూరు నిర్మాణం చేయాలన్నారు. మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల మాదిరిగానే సర్పంచ్ ఎన్నికలు 5 ఏళ్లు పూర్తి కాగానే నిర్వహించాలని కోరారు. నోటిఫికేషన్ ముందే ఇచ్చి నూతన సర్పంచులకు బాధ్యతలు అప్పగించాలని గ్రామాభివృద్ధి నిధులు దారి మళ్లించకుండ చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మని బాల ముకుందం మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో మండల స్థాయి కమిటీలు వేసి సంఘాన్ని పటిష్టం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు బుర్ర మల్లేశం కెగౌడ్, మర్రిపెల్లి నారాయణ గౌడ్, అంకతి గంగాధర్, పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, ముదిగొండ శేఖర్, జక్కుల తిరుపతి, కొత్తపేట సాయగౌడ్, జంగా గంగస్వామి, ఎండి సలీం, మోహన్ రావు, మారు రాజేశ్వర్ రెడ్డి, సామళ్ళ లావణ్య వేణు, దమ్మా లతశ్రీ నర్సింగం, జిల్లాపెల్లి శారదా గంగారాం, లైసెటి లక్ష్మీరాజు, అల్లంకొండ సుదర్శన్, నాంబారి కిషన్, కైరి ముత్యం గౌడ్, అంజగౌడ్, నరేందర్, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవా లను శాంతియుతంగా జరుపుకోవాలి

-సీఐ రవీందర్ నాయక్

ముధోల్:11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



వినాయక చవితి ఉత్సవాల ను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ముధోల్ సీఐ రవీం దర్ నాయక్ సూచించారు. శుక్రవా రం మండల కేంద్రమైన ముధోల్‌లోని జీ ఎం గార్డెన్ లో పోలీసుల ఆధ్వ ర్యంలో గణేష్ మండలి నిర్వాహకు లు, హిందూ ఉత్సవ సమితి సభ్యు లతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ నాయక్ మాట్లాడు తూ.. గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ముంద స్తుగా పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో దర ఖాస్తు చేసుకొని అనుమతి పొందా లని సూచించారు. విగ్రహ ప్రతిష్ఠా పన నుంచి నిమజ్జనం వరకు ఎలాం టి సమస్యలు, అవాంఛనీయ ఘట నలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరిం చాలని కోరారు. నిమజ్జన సమయం లో యువత సంయమనం పాటిస్తూ గొడవలకు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండపా ల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల సూచనలు పాటిం చాలని కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలను యువతకు, గ్రామస్తుల కు వివరించారు. నిమజ్జన సమ యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హిందూ ఉత్సవ సమి తి సభ్యులు, గణేష్ మండలి నిర్వా హకులు, యువత పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవా లను విజయవంతంగా నిర్వహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సర్పంచ్ ఎజాజోద్దీ న్,యాప్ సర్పంచ్ సాయినాథ్,ఆర్ఐ నారాయణ్ పటేల్,ఎంపీడీవో లవ కుమార్, విడిసి అధ్యక్షులు విఠల్, సర్పంచులు శ్రీనివాస్, కల్లెడ కిష్టయ్య,దిగంబర్, గంగా కిషన్, నాయకులు తాటివార్ రమేష్,రోళ్ళ బాలాజీ, గణేష్ మండలి నిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు 70 శాతం పూర్తి

-మిగిలిన పనులు 13లోగా పూర్తి చేయాలి: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11:



వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు 70 శాతానికి పైగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను ఈ నెల 13లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కోరింది. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలోని నిమజ్జన ప్రదేశాల్లో జరుగుతున్న ఏర్పాట్లను సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి, చింతల్, గాజులరామారం, జీడిమెట్ల సర్కిళ్ల పరిధిలోని నిమజ్జన ప్రాంతాల్లో రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర పనులను పరిశీలించారు. అనంతరం జోనల్ కమిషనర్ పింకీష్ కుమార్, సూపరింటెండెంట్ ఇంజినీర్‌తో పాటు ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులతో జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో 70 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. మిగిలిన పనులను ఆలస్యం చేయకుండా 13లోగా పూర్తి చేయాలని ఆకుల సతీష్ కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్.. మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి నిమజ్జన ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఏర్పాట్లకు సంబంధించిన ప్రతి పనిని రికార్డు చేస్తే భవిష్యత్తులో వచ్చే అధికారులకు మార్గదర్శకంగా, శాశ్వత రికార్డుగా ఉపయోగపడుతుందని ఆకుల సతీష్ తెలిపారు. వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ నల్ల జైశంకర్ గౌడ్, డివిజన్ కన్వీనర్లు మాధవులు, శంకర్ గౌడ్, నరసింహ, ఎల్లస్వామి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీనంలో కమ్యూనిస్టుల పోరాటం కీలకం

-సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలి:

-సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11:



హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో కమ్యూనిస్టుల సాయుధ పోరాటం కీలక పాత్ర పోషించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. సాయుధ పోరాటం ద్వారా వేలాది గ్రామాలను విముక్తి చేసి, భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని పేర్కొన్నారు. ఆ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయుధ పోరాట వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మఖ్దూం నగర్‌లోని నాగయ్య విగ్రహం వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు అప్పట్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. ఈ పోరాటంలో 4,500 గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచినట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. సాయుధ పోరాటం కేవలం పటేల్ సైన్యం వల్లే విజయవంతమైందని చెప్పడం ద్వారా కమ్యూనిస్టుల పోరాటాన్ని తక్కువ చేసి చూపుతున్నారని విమర్శించారు. అప్పటి పోరాట యోధుల త్యాగాలను, ఉద్యమ చరిత్రను ప్రజలకు వాస్తవ రూపంలో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో సాయుధ పోరాటం ద్వారా భూముల పంపిణీ జరిగితే భూస్వామ్య వర్గాలకు ఇబ్బందులు ఏర్పడతాయనే ఉద్దేశంతోనే పటేల్ జోక్యం చేసుకున్నారని ఉమామహేశ్ పేర్కొన్నారు. నిజాం పాలనలో అరెస్టయిన, ఉరిశిక్షలు పడిన పలువురు పోరాట యోధులు అనంతరం కూడా విడుదల కాలేదని, రాష్ట్రపతి జోక్యంతోనే వారు బయటకు వచ్చారని తెలిపారు. రాబోయే తరాలకు తెలంగాణ సాయుధ పోరాటం వాస్తవ చరిత్రను తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, ప్రజానాట్యమండలి బాబు, సీపీఐ నాయకులు నర్సింహారెడ్డి, సహదేవరెడ్డి, వెంకటాచారి, వెంకటేష్, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్, పెంటన్న, కార్తీక్, యువజన నాయకులు జంబూ, ధర్మేంద్ర, సాహు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. ముళ్ళ పొదలతో కుసంగి దన్నారం రోడ్డు

-ముళ్ళ పొదల మధ్య ప్రయాణం.. ప్రమాదాల బాటగా కుసంగి దన్నారం రోడ్డు

-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు



టేక్మాల్. తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

టేక్మాల్ మండలం కుసంగి నుంచి దన్నారం వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అంచుల వరకు ముళ్ల పొదలు విస్తరించడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడం కష్టంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి ఇరువైపులా పెరిగిన పొదల కారణంగా ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు మరింత ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు వెళ్లే సూచిక బోర్డులు లేక కూడా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అధికారులు స్పందించి రహదారి ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను వెంటనే తొలగించి, ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే ని పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి



పాలకుర్తి,సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):

కేంద్ర ప్రభుత్వం చేపిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేని వావిలాల వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీ ప్రవళిక పరిశీలించి మాట్లాడుతూ.. ఈ సర్వేలో భాగంగా గ్రామానికి ఒక వాలంటీర్ ను పెట్టడం జరిగిందని,ప్రతీ ఒక్క సర్వే సబ్ నంబర్ కి వెళ్ళి రైతు పంట పొలం లో ఏ పంట వేశారో, ఫోటో తీసి ఆన్లైన్ చెయ్యవలసి ఉంటదని,దాని వల్ల రైతులు పండించిన పంటలు అమ్ముకోవడం,పంటలకు అవసరమైన ఎరువులు సబ్సిడీలతో కొనుగోలు చేసుకోవడం సులభంగా జరుగుతుందని,ఈ సర్వేలో భాగంగా రైతు దొంగరి మహేందర్ వేసిన వరి పంటకి వచ్చిన తెగులు,చీడపీడల నివారణకు సరైన మందులు పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ సర్వేయర్ ముస్కు సందీప్,రైతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార్ విద్యాలయ లో హిందీ దివస్ సంబరాలు



-సెప్టెంబర్ 11, , పెద్ద శంకరం పేట, తెలంగాణ దిన పత్రిక ప్రతినిధి,

జాతీయ హిందీ దినోత్సవం సెప్టెంబర్ 14 ను పురస్కరించుకొని పెద్ద శంకరం పేట సంస్కార్ విద్యాలయ లో ముందుగా హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. హిందీ మన జాతీయ భాష అని, మన దేశ సంగ్రతకు దోహదమైనదని అంతటి ప్రాముఖ్యత గల భాష మార్కుల కోసం ఒక సబ్జెక్ట్ లాగా కాకుండా మాతృ భాష లాగే నేర్చుకోవాలని ఉపాధ్యాయ బృందం చిన్నారులకు వివరించారు... ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులకు హిందీ భాష మీద ఉపన్యాసం, వ్యాస రచన పోటీలు,చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు.. హిందీ పాటల పై చిన్నారుల చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం లో ప్రిన్సిపల్ కవితా గౌడ్ హిందీ ఉపాధ్యాయురాళ్లు అనితా, రమ్య శ్రీ తో పాటుగా మిగితా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ




పాలకుర్తి,సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాలకుర్తి బీసీ హాస్టల్ అధికారి మహమ్మద్ మోయిన్ , బీసీ హాస్టల్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి పాలకుర్తి మండల కిరాణావర్తక సంఘం అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి



ముధోల్: 11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లికి చెందిన బాయమొల్ల సాయిలు గురువారం సాయంత్రం నాయబాది నుండి ముధోల్ కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో భైంసా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతునికి భార్య రాధ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## 108 అంబులెన్స్‌లో క్షేమంగా ప్రసవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండలంలో ప్రసవ వేదన తో బాధపడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్పూర్తితో వ్యవహరించి సురక్షితంగా ప్రసవం చేశారు... మండలం లోని రాజుపేట గ్రామంలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాందేవి అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే నొప్పులు తీవ్రమవ్వడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటి చెలిమెల సాయికృష్ణ, పైలట్ నాగరాజు సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్సు వాహనంలోనే ప్రసవం చేశారు. రాందేవి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, అనంతరం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు ఆపత్కాలంలో సమయానికి స్పందించి పురుడు పోసిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఈ నెల 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక)



చిన్నశంకరంపేట మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈ నెల 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు ( స్పెషల్ క్యాంపెయిన్ డే ) నిర్వహిం చనున్నట్లు తహసిల్దార్ మాలతి తెలిపారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడంతో పాటు, జాబితాలో మార్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత లేని లేదా తొలగించాల్సిన ఓటు ఉంటే ఫారం-7, ఓటరు వివరాల్లో తప్పులు లేదా సవరణలు అవసరమైతే ఫారం-8 ద్వారా సంబంధిత బీఎల్ఓలను సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే "ఎస్ఐఆర్" ప్రధాన లక్ష్యం

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):





ధర్మపురి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు తేడాలు చోటు చేసుకోకుండ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నో మ్యాపింగ్ ఓటర్లు అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తి గతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ అందజేత విచారణ ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడ ఓటు హక్కును కోల్పోకుండ అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యమని ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత నిష్పక్షపాతంగా వ్యవహరించడం నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని జిల్లా పేర్కొన్నారు. అనంతరం 2027 లో రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో ధర్మపురిలోని గోదావరి నది వద్ద జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను వేగవంతంగా ప్రణాళికలకు అనుగుణంగా భక్తులకు విఐపి లకు అసౌకర్యం కలుగకుండ పుష్కర ఘాట్లను నిర్మించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి తహసీల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పంచాయతీరాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు బిఎల్వో లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన చిన్న శంకరంపేట కాంగ్రెస్ నాయకులు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ కార్యకర్తలు కేసీఆర్ ఫామోజును డప్పు చప్పులతోటి ముట్టడించడంతో మరుసటి రోజు పసుపులతో శుద్ధి చేయడం దళితులను అవమానించినట్టుగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ నాయకులు చిన్న శంకరం పేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హలవతు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో చేగుంట మెదక్ రహదారిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ చిన్న శంకరంపేటలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్ హౌస్‌కు దళితులు వెళ్లడంతో ఆ ప్రాంతాన్ని పసుపు నీటితో శుద్ధి చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ దళితులు వస్తేనే శుద్ధి చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఒక దళిత ద్రోహిఅని ఎద్దేవా చేశారు. దమ్ముంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కొచ్చి మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలను అనుభవిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో పథకాలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు దాన్ని చూసి ఓర్వలేక మొన్న నిర్వహించిన బిఆర్ఎస్ అసెంబ్లీ ముట్టడిలో సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి లను అవమాన పరచాలని చెబుతున్నారు కానీ హరీష్ రావు కేటీఆర్ లు ఆ వీడియో చూస్తే అర్థమవుతుంది ఎవరు అవమానించారనేది అసెంబ్లీ ఎదురుగా హరీష్ రావు అర్ధనగ్న ప్రదర్శన ఇచ్చి సాటి మహిళల ముందు అసభ్యత కరంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు చేస్తున్న పథకాలను ఓర్వలేకని బి ఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్ర మం లో మాజీ జడ్పీటీసీ రమణ,శంకరంపేట సర్పం చ్ కంజర్ల చంద్రశేఖర్, చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారా యణ వడ్ల శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి ఉదయ్ ఖాజా పూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్బర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల మరియు విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులదే కీలక పాత్ర

-ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో ఎంఈఓ

ఓదెల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక






పాఠశాల మరియు విద్య అభివృద్ధికి. ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని. పలువురు వ్యాఖ్యానించారు శుక్రవారం ప్రధానోత్స ఓదెల మండలంలోని మాడల్ స్కూల్ లో మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం మండల విద్యాధికారి వై రమేష్ అధ్యక్షతతో. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ హాజరయ్యారు దాదాపు 45 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందించారు. ఉపాధ్యాయులకు ఘనంగా శాల తో సన్మానం చేసి ప్రశంస పత్రాలను మరియు జ్ఞాపికలను అందజేశారు ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల భవిష్య త్తుకు బంగారు బాట వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు అంతేకాకుండా గ్రామాలలో విద్య అభివృద్ధి చెందాలంటే సర్పంచులది .కూడా కీలకపాత్ర అని అన్నారు ప్రతి గ్రామంలో పాలకవర్గ సభ్యులు సర్పంచి విద్యాభివృద్ధి పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నడిచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యారంగంలో మరిన్ని అమితమైన సేవలు విద్యార్థులకు అందించి జిల్లాలోనే మన మండలం నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తున్నారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఎంతో అద్భుతంగా పనిచేస్తున్నాయని అలాంటి ఉపాధ్యాయులు కూడా ఉండడం చాలా సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వై రమేష్ తో పాటు. ఎంపీడీవో అనిల్ కుమార్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. పిట్టల రవికుమార్ ముదిరాజ్. స్థానిక సర్పంచ్ సతీష్ కనిక రెడ్డి కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్య ముదిరాజ్. జీలకుంట సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి. పొత్కపల్లి. సర్పంచ్ అంబాల సారమ్మ.. గోపరపల్లి సర్పంచ్ రవి యాదవ్. కొమిర సర్పంచ్. గోలి లింగారెడ్డి. గుండ్లపల్లె సర్పంచ్ పుప్పాల స్వప్న తో పాటు .ఓదెల. క్లస్టర్ హెచ్ఎం. శ్రీమతి వి పద్మ. పోత్కపల్లి క్లస్టర్ హెచ్ఎం వై శ్రీనివాస్ కొలనూరు హెచ్ఎం ఏసుదాసు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష కస్తూర్బా పాఠశాల ఎస్ఓ శ్రీమతి కే జ్యోతి. తో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సాగు నీటి విడుదల కోసం వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11






వర్షాభావ పరిస్థితులు అధిక ఎండలు తీవ్రత దృష్ట్యా మండలంలోని అప్పర్ మానేరు ప్రాజెక్ట్ తూముల ద్వారా నీటిని విడుదల చేయాలని డిఈఈ కి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ దాదాపుగా 20 రోజులకు పైగా వర్షాలు తగ్గముఖం పట్టడం వల్ల ఎండల తీవ్రత అధికముగా ఉన్నందున రైతులు మానేరు పుష్కలంగా నిండి మత్తడి దూకినందున సాగు నీటి కొరత ఉండదని ఆశాభావంతో ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు వరి నాట్లు వేసుకున్నారు కానీ నీరు విడుదల చేయకపోవడంతో ప్రస్తుత వాతావరణం లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నందున రైతులపై మానవతా దృక్పథంతో తూముల ద్వారా సమృద్ధిగా మానేరు ప్రాజెక్టులు నీటి నిల్వ ఉన్నందున తక్షణమే విడుదల చేయాలని కోరారు నీటిని విడుదల చేయని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని ఇట్టి విషయాన్ని తక్షణమే మీ ద్వారా ప్రభుత్వానికి, కలెక్టర్ కి తీసుకెళ్లాలని రైతుల తరఫున బిజెపి మండల శాఖ తరపున కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధార్మిక సెల్ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ నాయకులు ఎల్లం దేవాగౌడ్ శ్రీనివాస్ గౌడ్ పుల్యానాయక్ నవీన్ పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

-పదో తరగతి విద్యార్థినులకు విద్యాభ్యాసం, పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం

జగిత్యాల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి





జగిత్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం నాణ్యత, రుచితో పాటు విద్యార్థినులకు అందుతున్న ఆహారంపై వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి విద్యాభ్యాసం,పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం చేశారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని,ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, పరీక్షల కోసం అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి,భోజనం తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ,ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మండలంలో కల్తీ కల్లును అరికట్టా డం లో ఎక్సైజ్ అధికారులు విఫలం

-దోమకొండ మండల పరిషత్ సమావేశంలో సర్పంచ్ల డిమాండ్

కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గ్రామాలలో కల్లు ముస్తేదారులు కల్లు దుకాణాలలో ప్రాణానికి హాని కలిగించే పదార్థాలు కలిపి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇలాంటి కల్తీకలను అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండల సర్పంచులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సభ్యుల సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు కల్తీకల్లు పై అధికారులపై బిరుదుపడ్డారు. కల్తీ కల్లు త్రాగి ఎంతోమంది అనారోగ్యాల పాలవుతున్నారని ఈ విషయంలో పై అధికారులు వెంటనే కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుని ఎడల పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలని సర్పంచ్లు అధికారులకు సూచించారు. గ్రామాలలో ఏ సమస్యలు చెప్పిన అధికారులు ఎవరు పట్టించు కోవడం లేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి సైతం అధికారులు అన్ని శాఖల వారు రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మౌలిక వసతులతో పాటు త్రాగు నీరు పరిశుభ్రత వంటికైనా కనీసం శ్రద్ధ చూపాలని వారు కోరారు గ్రామాలలో మురికి కాలువలు సరిగా లేక మురికి కాలువలలో నేను నిలిచి దోమలు విపరీతంగా పెరిగాయని వాటి వల్ల చాలామంది అనారోగ్యాల పాలవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని ఆరోగ్యశాఖ అధికారులు సైతం అశ్వీత కనపరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు విష జ్వరాలు సోకి ప్రభుత్వ ఆసుపత్రి పూర్తిగా నిండిపోయింది మంచాలు లేక చాలామంది పేషెంట్లు డైలీ వస్తూ చికిత్స పొందు వెళ్తున్నారు. విష జ్వరాల నివారణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని పై అధికారులకు విన్నవించి మందులను తెప్పించి ఆ వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్లు అధికారులను కోరారు. ఈ మండల సమావేశంలో మంగళంలోని అన్ని గ్రామాల సర్పంచులు సింగిల్ విండో చైర్మన్ అనంత రెడ్డి ఎంపీడీవో మధురిమ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రసాద్రాసిన పుస్తకాన్ని నిషేధించాలని అంబేద్కర్ ,ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా సంఘాల డిమాండ్. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో విలేకరుల సమావేశంలో అంబేద్కర్ ఉపాధ్యాయ విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా అనే పుస్తకాన్ని రాసి దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల మనోభావాలను దెబ్బ చేసే విధంగా ఉందన్నారు. ఈ పుస్తకం ద్వారా దేశంలో రాష్ట్రంలో సృష్టించాలని కుట్రలో భాగంగానే మనువాదులు కుట్ర పన్నారన్నారు. అతని వెనుక ఉన్న ఎవరిని కూడా వదిలిపెట్టేది లేదని వారి పైన దేశద్రోహి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ప్రజాప్రతినిధులు ఈరోజు చూస్తూ ఉండడం హమారా ప్రసాద్ పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా స్పందించి హమారా ప్రసాద్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి రాష్ట్ర బహిష్కరణ అయ్యేవరకు ఉద్యమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకుల బాబు జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగరి వెంకట్, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు అశోక్, హరికృష్ణ,ఐసా జిల్లా కన్వీనర్ జీవియం విఠల్ , బాంసిప్ రాష్ట్ర అధ్యక్షుడు దుబాసి నరేందర్, మూఢనమ్మకాల నిర్మూలాన సంఘం జిల్లా అధ్యక్షులు గ్యార బాబు, ఎస్సీ ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సంగయ్య, సాయి గౌతమ్, సురేష్ ,భూపతి,కొండ సంజువ్,పెద్దోలు సాయిలు,బట్టు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

-గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి..

-మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్..

తెలంగాణ పత్రిక (తలకొండపల్లి ప్రతినిధి) సెప్టెంబర్ 11



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, గుడి బృందం ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నకేశవులు, జులపల్లి శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలను విజయవంతం చేసిన గ్రామ పెద్దలు, యువకులు, కుల సంఘాలు, పోలీసు బృందం, డప్పు కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పడకల్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# సీఈవో ఆకస్మిక తనిఖీలు

తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 11 కామారెడ్డి ప్రతినిధి:

రాజంపేట మండలంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. మండల కేంద్రంతో పాటు అరగొండ, బసనపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అరగొండలో అటవీ ప్రాంతంలో జరుగుతున్న నీటి సంరక్షణ పనులను తనిఖీ చేసి కూలీలతో మాట్లాడారు. పనుల నిర్వహణ, వేతన రేట్లపై వివరాలు తెలుసుకుని, పని ప్రదేశంలో కూలీలు కనీసం నాలుగు గంటలు పనిచేయాలని సూచించారు. బసనపల్లిలో స్వచ్ఛ భారత్ పథకం ద్వారా మంజూరైన డ్రైయిన్ ఎండ్ సోక్‌పిట్, ఇళ్ల నుంచి వచ్చే మురుగునీటి కోసం వ్యక్తిగత సోక్‌పిట్ నిర్మాణాలకు మార్కింగ్ చేశారు. అనంతరం రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణ పనులను పరిశీలించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యజీ, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీబీ-జీ రామ్-జీ సిబ్బంది, సహాయ కార్యక్రమ అధికారి శృతి, సాంకేతిక సహాయకులు భాస్కర్, రాజు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 25ఏళ్ల వరకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 11:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ ప్రజలకు రాబోయే 25సంవత్సరాల వరకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చేపడుతున్న పనుల్లో భాగంగా పెద్దేవులపల్లి చెరువు వద్ద జరుగుతున్న ఫిల్టర్ బెడ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ ప్రజలకు భవిష్యత్‌లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, మున్సిపల్ ఏఈ నవీన్, జిల్లా నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇసాయిపేట సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కరెంట్ కోతలతో వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఇసాయిపేట సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ముట్టడించారు. సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన రైతులు విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎన్‌పీడీసీఎల్ వెల్పుగొండ ఏఈ, డీఈలు సబ్‌స్టేషన్‌కు చేరుకుని రైతులతో మాట్లాడారు. విద్యుత్ జనరేషన్ తగినంతగా లేకపోవడంతో పైస్థాయి నుంచి సరఫరా అందడం లేదని అధికారులు వివరించారు. అయితే విద్యుత్ కోతల కారణంగా నీరు అందక నెర్రెలు బారిన పడిన పొలాలను రైతులు వీడియోల ద్వారా అధికారులకు చూపించారు. పై నుంచి విద్యుత్ సరఫరా రావడం లేదని చెబుతున్న అధికారులుకంకర మిషన్లకు మాత్రం విద్యుత్ సరఫరా ఎలా వస్తోందని ప్రశ్నించారు. దీంతో స్పందించిన అధికారులు మరో రెండు, మూడు రోజుల్లో విద్యుత్ సరఫరా సరిపడా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు ధర్నాను విరమించారు.

# నేడు ట్రస్మా ఆధ్వర్యంలో ... ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

-ఉపాధ్యాయులను గౌరవిద్దాం

-విద్యను బలోపేతం చేద్దాం.




పాలకుర్తి/జనగామ సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక):

తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ నేడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేడుక ఘనంగా నిర్వహించనున్నారు.జనగామ జిల్లా వ్యాప్తంగా 60 పాఠశాలల నుంచి ఎంపికైన 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈ కార్యక్రమంలో బెస్ట్ టీచర్ అవార్డులతో ఘనంగా సత్కరించనున్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు మరియు భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ట్రస్మా జిల్లా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పింగిలి శ్రీపాల్ రెడ్డి శాసన మండలి సభ్యులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సదుల మధుసూదన్ రాష్ట్ర అధ్యక్షులు,ఎన్. రమేష్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాఘవేందర్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి పాల్గొంటారని జనగామ జిల్లా అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి,కార్యదర్శి రాపాక విజయ్ తెలియజేశారు.

## లింగన్నపేట సెక్టర్ లో పోషణ మాసం కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

రాజన్న సిరిసిల్ల ప్రాజెక్ట్ గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ సెక్టార్ పరిధిలోని తండాలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని సూచించారు స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు బాలామృతం తో తయారుచేసిన ఆహార పదార్థాలు ప్రదర్శించడం జరిగింది. 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, ప్రైమరీ స్కూల్ టీచర్ సుమలత అంగన్వాడి టీచర్ పద్మ తల్లులు గర్భవతులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చెత్త వాహనంలో వినాయకుల తరలింపు - హిందూ సంఘాలు ఆందోళన

జగిత్యాల, సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):





జగిత్యాల కలెక్టరేట్ నుంచి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అయితే మెట్పల్లి మున్సిపల్ కు చెందిన చెత్తబండి వాహనంలో వినాయకుల విగ్రహాల తరలింపుతో గమనించిన హిందూ సంఘాలు బిజెపి నేతలు అగ్గిమీద గుగ్గిళం అయ్యి కలెక్టరేట్‌లో బీజేపీ నాయకులు ఆందోళనకు పూనుకున్నారు. ఆందోళనను గమనించిన జిల్లా సంయుక్త కలెక్టర్ రాజగౌడ్ వెంటనే బాద్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇయ్యడంతో సమస్య సద్దుమన్గింది.

## మట్టి వినాయకులను పూజిద్దాం

-పర్యావరణాన్ని కాపాడుదాం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక



మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామంటూ వాణి నికేతన్ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం స్వయంగా మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను చేతపట్టి పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మట్టి గణపతు లను ప్రజలకు పంపిణీ చేశారు. కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల చెరువులు, కుంటల్లో నీరు కలుషితమవుతుందని, మట్టి విగ్రహాలైతే మట్టిలోనే కలిసిపోతాయని అన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణపతి ఆకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

-నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.




రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసా) విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పాఠశాల యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. నైపుణ్యం గల యూనిఫాంలను మహిళల చేత కుట్టించి విద్యార్థులకు అందించినట్లు శేఖర్ యాదవ్ తెలిపారు. సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి పేద్దపిట వేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, వార్డు సభ్యులు చౌట రాజు, నాయకులు తొంట అశోక్, లింగం నవీన్, కుంచ రక్షిత్, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు బాబు రావు, యాదమ్మ, లావణ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు, విద్యుత్ కోతలపై సర్పంచుల నిరసన

-మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బహిష్కరణ.
-కోరం లేక సమావేశం వాయిదా

నంగునూరు, సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను కూడా నిరసిస్తూ శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేకులపల్లి సంతోష్‌రెడ్డి, సర్పంచులు సాయిలు తదితరులు నిరసన వ్యక్తం చేశారు. తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి బయటకు వెళ్లిపోయారు. దీంతో సమావేశానికి అవసరమైన స్థాయిలో సర్పంచులు హాజరుకాలేదు. కోరం లేకపోవడంతో సమావేశం నిర్వహణపై సందిగ్ధత నెలకొంది.



కొద్దిమంది సభ్యులతో సమావేశం నిర్వహించే యత్నం

నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరితో పాటు కొద్దిమంది సర్పంచులు మాత్రమే సమావేశంలో మిగిలారు. మిగిలిన సభ్యులతోనే సర్వసభ్య సమావేశాన్ని కొనసాగించేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు తిరిగి సమావేశ మందిరానికి చేరుకున్నారు. కోరం లేని పరిస్థితిలో సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు.



ఉన్నతాధికారులకు సమాచారం

పరిస్థితిని మండల ప్రత్యేక అధికారి ఫోన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని కొనసాగించడంపై ఉన్నతాధికారుల ఆదేశాలు కోరారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ప్రకటించారు. ఆరు గ్యారెంటీల అమలు, విద్యుత్ కోతల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సర్పంచులు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## గాయత్రి అర్బన్ బ్యాంకు దేశంలోనే రెండవ స్థానం 86 బ్రాంచీలు 4628 కోట్ల వ్యాపారం

-9.55 లక్షల మంది ఖాతాదారులతో 27 ఏళ్లలోకి ఎంట్రీ
-గాయత్రి బ్యాంక్ సీఈఓ వనమాల శ్రీనివాస్ వివరాల వెల్లడి

జగిత్యాల, సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక):

గాయత్రి అర్బన్ బ్యాంకుల్లో భారత దేశంలోనే ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రెండవ స్థానంలో నిలిచిందని గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈఓ వనమాల శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. బ్యాంక్ 26వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం జగిత్యాలలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జగిత్యాల కేంద్రంగా చిన్న యూనిట్ బ్యాంక్‌గా ప్రారంభమైన గాయత్రి బ్యాంక్ 26 ఏళ్ల నిరంతర కృషి ఖాతాదారుల నమ్మకంతో ఈ రోజు వరకు ఒక బృహత్తర సంస్థగా ఎదిగిందని అన్నారు. ప్రస్తుతం



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 86 బ్రాంచీల నెట్‌వర్క్‌తో రూ.4628 కోట్ల వ్యాపారాన్ని సాధించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో మొదటి స్థానంలో దక్షిణ భారతదేశ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అంతే కాకుండ 9,55,597 మంది వినియోగదారులతో దక్షిణ భారతదేశంలోనే అత్యధిక కస్టమర్ బేస్ కలిగిన కో-ఆపరేటివ్ బ్యాంక్‌గా మొదటి స్థానానికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయం వెనుక బ్యాంక్ సభ్యులు ఖాతాదారులు సిబ్బంది అధికారుల కృషి, మీడియా శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఉందని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని శ్రీనివాస్ అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధునిక బ్యాంకింగ్ సేవలతో ఖాతాదారులకు చేరువ కావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం గాయత్రి నిర్భయ ఖాతా కలిగి ఉండి ప్రమాదంలో మరణించిన కీ.శే. అవారి అమరేందర్‌కు చెందిన రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన కుమారుడు నామిని అయిన అవారి అక్షయ్ కుమార్‌కు సీఈఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు ఎం.వి.జె. శాస్త్రి, శ్రీలత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు సి.హెచ్. సత్యనారాయణ, బింగి తిరుపతి, బి. ప్రవీణ్ కుమార్, ఆర్.కె.వి. అరుణ్ కుమార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

- ప్రతి జిల్లా కేంద్రంలో విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి
- అమరవీరుల త్యాగాలను గౌరవించాలి
- జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించిన బిజెం అధ్యక్షులు "బైరెడ్డి"

తెలంగాణ పత్రిక; సెప్టెంబర్11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సెప్టెంబర్ 17వ తేదీన అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణాలో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజని,నిజాం నిరంకుశ పాలన రజాకార్ల దురగాతాలు జమిందారి జాగిర్దారి దోపిడీ నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మక దినమన్నారు. అలాంటి సందర్భాన్ని మర్చిపోలేని విషయమన్నారు. అయితే ఈ ఒక్కరోజు ఈ యొక్క వియోచన కోసం అనేకమంది రైతులు మహిళలు యువకులు, సామాన్య ప్రజలు పోరాడి త్యాగాలు చేశారన్నారు. భారతదేశ ఐక్యత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన రాజకీయ సంకల్పం భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో చారిత్రాత్మక పరిణామములు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.ఈ చరిత్రను భావితరాలకు అందించడం కేవలం రాజకీయ అంశం కాదని,తెలంగాణ చరిత్రను పరిరక్షించడం అమరవీరుల త్యాగాల్ని గౌరవించడం జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం ముఖ్యమైన అంశమన్నారు.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తరఫున తెలంగాణ సప్త సంకల్పాలు రూపొందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయితే సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ లో ఏర్పాటు చేయాలని కోరారు.అంతేగాక హైదరాబాద్ తెలంగాణ విమోచన మ్యూజియం ఏర్పాటు చేయాలని వివరించారు.ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విభజన చరిత్ర అజ్ఞాత వీరుల అధికారిక జాబితా రూపొందించాలన్నారు. రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో విమోచన




స్మారక స్థూపాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలన్నారు. కాగా తెలంగాణ సప్త సంకల్పాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా పరిధిలో అమలు చేయాలని కోరారు. ఈ అంశాల పై తగిన చర్యలు చేపట్టి సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ వియోచన దినోత్సవం గా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, జిల్లా కార్యదర్శి దురిశెట్టి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాకేష్ బాబు,మహిళా మోర్చా అధ్యక్షులు సముద్రాల గాయత్రి, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మువ్వ అపర్ణ, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు వీర ప్రతాప్, మైనార్టీ మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యులు సలీం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11 కరీంనగర్ ప్రతినిధి :

తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సాగిన చారిత్రక పోరాటం, తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించిన సెప్టెంబర్ 17 ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించే పరిస్థితుల్లో లేదని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన కాంగ్రెస్ సర్కార్, ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేయడం మానుకొని, అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాన కొండూరు మండల కేంద్రంలో జరిగిన ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డిపై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తు చేశారు. తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' కాకుండా అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా




రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరిచే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరిం చబోదని, ప్రభు త్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సెన్సార్ ఫిలిం బోర్డ్ మెంబర్ రాపాక ప్రవీణ్, జిల్లా నాయకులు అప్పని తిరుపతి, బొగ్గుల రమేష్, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్ గౌడ్, మియాపురం లక్ష్మణచారి, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, తిమ్మాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు అరుణ్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 11

రంగారెడ్డి కడ్తాల్ మండల కేంద్రంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత కంటి వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాల పరంపరలో భాగంగా 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం కడ్తాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్‌లో శంకర నేత్రాలయ, చెన్నైకు చెందిన కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడంతో పాటు శస్త్రచికిత్సలకు ఎంపిక చేస్తున్నారు. శిబిరం తొలిరోజే 600 మందికి పైగా ప్రజలు సందర్శించగా, 350 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 180 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 30 మంది పేషెంట్లను కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఐదు మండలాల్లో విజయవంతంగా సేవలు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలామంది కంటి సమస్యలకు సరైన సమయంలో వైద్యం చేయించుకోలేకపోతున్నారని అన్నారు. అలాంటి వారికి ఉచితంగా కంటి పరీక్షలు, కంటి అద్దాలు, అవసరమైన శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమని ప్రశంసించారు. వెల్దండ నుంచి ప్రారంభమైన ఉచిత కంటి వైద్య శిబిరాల సేవా ప్రయాణం ఆమనగల్, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రస్తుతం కడ్తాల్‌కు చేరుకోవడం సంతోషకరమన్నారు.కంటి వైద్య సేవలను ఒక ప్రాంతానికే పరిమితం చేయకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు విస్తరించడం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మంచి కంటి ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు కడ్తాల్ మండల ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. 19,200 మందికి పైగా కంటి పరీక్షలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఖరీదైన కంటి వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.వెల్దండ నుంచి ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ఐదు మండలాల్లో విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన ఐదు శిబిరాల్లో 19,200 మందికి పైగా కంటి పరీక్షలు, 722 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 13,075 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించినట్లు వెల్లడించారు. డబ్బులు లేక కంటి సమస్యను భరిస్తూ జీవించాల్సిన పరిస్థితి ఏ ఒక్క పేద కుటుంబానికీ రాకూడదన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమం కేవలం వైద్య శిబిరంగా కాకుండా. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలిచే సేవా కార్యక్రమంగా కొనసాగించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, ఆశీర్వాదం మరింత సేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తోందన్నారు.సెప్టెంబర్ 11 నుంచి 19 వరకు సేవలు కడ్తాల్‌లో జరుగుతున్న 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు ఉచిత కంటి పరీక్షలు, సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఆసిఫ్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్.ఎన్. రెడ్డి, పలువురు గ్రామాల సర్పంచ్‌లు తేజూరాం, బిక్యా నాయక్, చిట్టి రమేష్, గోపి నాయక్, రమేష్ తదితరులతో పాటు సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.అలాగే ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు రఘు, లింగం, మల్లేష్, మల్లేష్ నాయక్, శంకర నేత్రాలయ వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# విద్యుత్ కోతలకు నిరసనగా అక్కెనపల్లి రైతుల రాస్తారోకో

-కరెంటు కోతలతో అన్నదాతల ఆందోళన

-రాంపూర్ క్రాస్‌రోడ్‌లో అక్కేనపల్లి గ్రామస్తుల రాస్తారోకో

-విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్

నంగునూరు, సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక):



విద్యుత్ కోతలతో వ్యవసాయ పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆరోపిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామ రైతులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు సాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని రాంపూర్ క్రాస్‌రోడ్ వద్ద సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బద్దిపడగ కిష్టారెడ్డి, తిప్పని నాగేందర్, వెంకటేశం, వెంకటేశ్ గౌడ్, నాగరపు కృష్ణ, గుడికందుల సత్తయ్య, ఎంటే రాజు, దోనె నర్సయ్య, అనిల్, కిష్టయ్య, సంపత్, రఘుపతి, యాదగిరి, చంద్రమౌళి తదితరుల ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొని విద్యుత్ కోతలపై నిరసన వ్యక్తం చేశారు. పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా కీలకమని రైతులు తెలిపారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా అంతరాయాల కారణంగా పంటలకు అవసరమైన సమయంలో నీరు పెట్టలేక పోతున్నామని తెలిపారు. విద్యుత్ కోతలను వెంటనే తగ్గించి, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి పంటలకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రోడ్డుపై బైఠాయించి నిరసన**

రైతులు రాంపూర్ క్రాస్‌రోడ్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సమస్య పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని కాపాడేందుకు విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు:**

-వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి. -అప్రకటిత విద్యుత్ కోతలను నిలిపివేయాలి. -విద్యుత్ అంతరాయాలకు కారణాలను అధికారులు పరిశీలించాలి. -పంటలకు సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలి. -రైతుల సమస్యల పై అధికారులు వెంటనే స్పందించాలి.

## పర్యావరణాన్ని రక్షించడమే పండుగ పరమార్థం

- హెచ్ఎం కె.వెంకట్ రెడ్డి

బొంరాస్ పేట్ సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక )



మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని దానివల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. మట్టి విగ్రహాల ఉపయోగాలను తెలిపారు. పర్యావరణాన్ని రచించే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే వాడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 50 మట్టి విగ్రహాలను మాజీ ఎంపీపీ వెంకట్రాములు గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంచాయతీ సెక్రటరీ రమేష్ రాథోడ్ విద్యార్థులలో ప్రకృతి పట్ల అవగాహన కల్పించడానికి మట్టి విగ్రహాల పంపిణీ ఎంతగానో ఉపయోగపడుతుందని నాందర్ పూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్, సర్దార్, ప్రశాంత్, గ్రామస్తులు అనంతయ్య, చిన్న నరసింహులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీతో రవి నాయక్ భేటీ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ (11)




వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనాను దుద్యాల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్ కలిశారు. ఈ సందర్భంగా దుద్యాల మండలానికి సంబంధించిన పలు అంశాలపై అడిషనల్ ఎస్పీతో చర్చించినట్లు రవి నాయక్ తెలిపారు. మండలంలో ప్రజ లకు ఎదురవుతున్న సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు, పోలీస్ శాఖ పరిధిలోని పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరంపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో మండలంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలకు సంబంధించిన అంశాలపై వివరాలను అడిషనల్ ఎస్పీకి తెలియజేసినట్లు రవి నాయక్ పేర్కొన్నారు.

## యూరియా యాప్ తో రైతులకు ఇబ్బందులు

-ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బార్



కామారెడ్డి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

యూరియా యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎం సి పి ఐ యు కామారెడ్డి జిల్లా కార్యదర్శిజబ్బార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా యాప్ తో రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాధికారులు రైతులకు సరైన అవగాహన ఇవ్వకుండా ఏరియా ఆన్లైన్ లో అప్లై చేయమంటే చదువు రానివారు రైతులు వీడియో కోసం అనేక తిప్పలు పడాల్సి వస్తుందని ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు తక్షణం ప్రభుత్వం రైతులకు యూరియా అందించి డైరెక్ట్ రైతులు దగ్గరికి యూరియా చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తీరా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రమేష్ నర్సింలు రాజలింగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వరం మారుతున్నది... పద్మశాలీల స్వరమే మారుతున్నది

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్



చట్టసభలపై రాజకీయాధికార చూపు... వ్యూహాత్మకంగా అడుగులు మగ్గం నేసే చేతులు కేవలం వస్త్రాలనే కాదు, తెలంగాణ రాజకీయ భవిష్యత్తును కూడా మార్చే సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో దాదాపు 30కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనాభా పరంగా గెలుపోటములను ఏకపక్షంగా నిర్ణయించగల మహత్తర శక్తి ఒక్క పద్మశాలి సామాజికవర్గానికే ఉంది. సిరిసిల్ల కేంద్రంగా మొదలై కోరుట్ల, మునుగోడు, వరంగల్, భువనగిరి వంటి అనేక ప్రాంతాల్లో పద్మశాలీల ఓటు పడితేనే ఏ నాయకుడికైనా విజయం దక్కుతుంది. అయితే రాజకీయ తెరపై పద్మశాలీల ప్రాతినిధ్యం శూన్యంగా మారడం అత్యంత శోచనీయం. జనాభాలో సింహభాగం ఉన్న ఈ సమాజం చట్టసభల్లో ప్రాతినిధ్యం లేక కేవలం రాజకీయ పార్టీల ఓటు బ్యాంకుగా మిగిలిపోవడం వెనుక ఉన్న చేదు నిజాలను ఇకనైనా గుర్తించాల్సి ఉంది. ఎన్నికలు రాగానే అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీ ఇళ్లకు వచ్చి చేతులు జోడించి ఓట్లు అడగడం, తీరా గెలిచాక కేవలం సంక్షేమ పథకాలకు, సబ్సిడీలకు మాత్రమే పరిమితం చేయడం దశాబ్దాలుగా జరుగుతోంది. ఓట్లేసిన పద్మశాలీలు రాజకీయాధికారానికి ఆమడ దూరంలో నిలబడుతున్నారు. పద్మశాలీ సమాజం తలచుకుంటే సిరిసిల్లతో పాటు 30 నియోజకవర్గాల్లో స్వయంగా తమ ప్రతినిధులనే గెలిపించుకునే జనాభా బలం ఉంది. బలం, మేధస్సు, సంఖ్య ఉన్నప్పటికీ కొరవడిన ఐక్యతను సాధించి ఈ రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత నేటి పద్మశాలి యువతరం భుజస్కంధాలపైనే ఉంది. ఇకపై పద్మశాలి యువత కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగా, నాయకుల వెనుక జైకొట్టే అనుచరులుగా మిగిలిపోకూడదు. పోటీ చేసే నాయకులుగా, చట్టసభల్లో హక్కుల కోసం పోరాడే ప్రజాప్రతినిధులుగా ఎదగాలి. జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వని పార్టీలకు పద్మశాలీలు తమ ఓటు దెబ్బ చూపించాలి. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పద్మశాలి యువత ఒకటవ్వాలి. కుల సంఘాలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, పొలిటికల్ పవర్ సెంటర్లుగా మారాలి. రాజకీయాధికారం అనేది ఎవరో ఇచ్చే భిక్ష కాదు, ఓటు బలంతో, ఐక్యతతో పోరాడి సాధించుకోవాల్సిన హక్కు. 'మగ్గం పట్టిన చేతులే చట్టసభలను ఏలాలి' అనే ఏకైక లక్ష్యంతో పద్మశాలి సమాజం అడుగులు వేస్తే రాబోయే రోజుల్లో శాసనసభలో పద్మశాలీలు అడుగు పెట్టడం ఖాయం.